



# వార్త మిర్రర్

బుధవారం, అక్టోబరు 26, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నమో అంటే నమ్మించి మోసం చేయడం: మంత్రి కేటీఆర్



**నిరుద్యోగులకు ప్రధాని మోదీ నయా వంచన**

**రోజ్‌గార్ మేళాతో మరో కొత్త ఎన్నికల ఎత్తుగడ**

**ఏటా 2 కోట్లిస్తామని..10 లక్షల ఉద్యోగాలా !**

**8 ఏండ్లలో 16 కోట్లు ఎందుకు భర్తీ చేయలేదు?**

**మీరెన్ని ఉద్యోగాలిచ్చారో శ్వేతపత్రం ఇవ్వగలరా?**

**ప్రతి ఎన్నికలకు ముందు ప్రధాని కొత్త డ్రామా**

**ప్రధానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ**

హైదరాబాద్ : నమో అంటే నమ్మించి మోసం చేయడమేనని పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు మండిపడ్డారు.. 'రోజ్‌గార్ మేళా' పేరుతో 10 లక్షల ఉద్యోగాల నియామకమంటూ ప్రధాని మోదీ నిరుద్యోగ యువతను మభ్యపెట్టే కొత్త వంచనకు తెరతీశారని చెప్పారు. నిరుద్యోగులతో పరిహాసమాడటం మాని ఖాళీగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్ ఎన్నికల ముందు రోజ్‌గార్ మేళాతో మోదీ కొత్త డ్రామా ప్రారంభించారని విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల భర్తీ అని చెప్పి, 10 లక్షలకు కుదించారన్నారు. తెలంగాణలో 2.24 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, సుమారు 16.5 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని గుర్తుచేశారు.



## కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ : ఎంపీ ఉత్తమ్

చౌటుప్పల్ : టీఆర్ఎస్, బీజేపీ నాయకుల్లారా.. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్.. అంటూ నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల కింద చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్?రెడ్డి ప్రచారంలో జరిగిన గొడవలో గాయపడిన ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు నవీన్, అమర్ ను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్? మాట్లాడుతూ.. సర్వేలన్నీ కాంగ్రెస్ అభ్యర్థిని పాల్వాయి స్రవంతి ఎమ్మెల్యే కాబోతున్నారని చెబుతున్నాయని, అది ఓర్వలేకనే టీఆర్ఎస్, బీజేపీ లీడర్లు దాడులకు దిగుతున్నారన్నారు. తమ కార్యకర్తలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఈసీకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఉత్తమ్? కుమార్?రెడ్డితో ఎమ్మెల్యే సీతక్క, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గెలిచాక బహుజనుల గొంతుకవుతం

### గెలిచాక బహుజనుల గొంతుకవుతం.. బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్.ఎస్.ప్రవీణ్



మునుగోడు : మునుగోడు ప్రజలు కుట్రలను పసిగడుతున్నారని, నీలి జెండా ఎగరవేస్తారని బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్.ఎస్.ప్రవీణ్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని 99 శాతం ప్రజల ప్రతినిధిగా తమ అభ్యర్థి శంకరాచారి నిలబడ్డారని, గెలిచాక బహుజనుల గొంతుకై ప్రశ్నిస్తారని చెప్పారు. శంకరాచారి గెలిస్తే విద్య, వైద్యం, ఉపాధి అందేలా కృషి చేస్తారని తెలిపారు. మునుగోడు మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రవీణ్?కుమార్? మాట్లాడారు.గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు తమ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నా భయపడకుండా పోరాడుతున్నారని చెప్పారు. ఆధిపత్య పార్టీలకు బహుజనులు ఓటేయకుంటే డిపాజిట్ కూడా దక్కదన్నారు. అందుకే బహుజనులను విడదీసే కుట్ర చేస్తున్నారన్నారు. మునుగోడు యుద్ధంలో పేదలే గెలుస్తారని చెప్పారు. శ్రమజీవులంతా పార్టీలకు అతీతంగా ఒక్కటై బీఎస్పీ గురించి ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. ఆధిపత్య పార్టీలు ఊరూరా మద్యం పంచుతున్నాయని, స్వయంగా మంత్రులే మద్యం పంచడం దారుణం అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు.



## 'దీపావళి' బాధితులకు కవిత అండ

### చికిత్స కోసం సరోజినీదేవి కంటి దవాఖానకు నెల జీతం అందచేత

హైదరాబాద్, : దీపావళి వేడుకల్లో భాగంగా పటాకులు కాల్చే సమయంలో కంటికి గాయాలై సరోజినీదేవి కంటి దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆర్థికంగా అండగా నిలిచారు. ఎమ్మెల్సీగా తనకు లభించే నెల జీతం నుంచి బాధితుల చికిత్సకు అవసరమయ్యే మొత్తాన్ని కేటాయించారు. తెలంగాణ జాగృ తి నాయకులు ఈ సాయాన్ని దవాఖాన వైద్యులకు అందజేశారు. బాధితులకు తోడుగా దవాఖానకు వచ్చే కుటుంబసభ్యులకు 3 రోజులపాటు భోజన వసతి ఏర్పాటుచేశారు. పటాకులు కాల్చుతూ కంటికి గాయాలైనవారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్సీ కవిత దవాఖాన వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## బాహాటంగానే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కొనుగోళ్లు

**అయినా చోద్యం చూస్తున్న ఎన్నికల అధికారులు**

**మునుగోడు లో ఏరులై పారుతున్న మద్యం, ధనం**

**నిబంధనలను ఉల్లంఘిస్తుంటే...ఎన్నికల కమిషన్ ఏమి చేస్తున్నట్లు?**

**ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ అంటే ఇదేనా??**

**ఎన్నికల ప్రక్రియ ఇలాగే కొనసాగితే సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమేనా ?**

**రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న పాలకపక్షాలు**

**బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్**

( వార్త మిర్రర్ ప్రతినిధి )



మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ల కొనుగోలు వ్యవహారం బాహాటంగానే కొనసాగుతోందని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ అన్నారు. వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ను ఏర్పాటు చేసిన ఎన్నికల సంఘం, పోస్టల్ బ్యాలెట్ సక్రమంగా ఓటర్లు వినియోగించుకుంటున్నారా?లేదా?? అని పర్యవేక్షించడంలో ఘోరంగా విఫలమవుతోందని మండిపడ్డారు. వృద్ధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కంటే ముందే, అక్కడికి చేరుకుంటున్నా ప్రధాన పార్టీల నాయకులు వారిని డబ్బులతో ప్రలోభ పెట్టి తమకు అనుకూలంగా ఓటు వేయించుకుంటున్నారన్నారు. ఈ తంతు అంత , ఎన్నికల అధికారులకు తెలియకుండానే జరుగుతుందంటే ఎవరు నమ్మరని అన్నారు. ఓట్ల కొనుగోలు వ్యవహారం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో జరిగిన అక్రమాలను గుర్తించి, సంబంధిత ఎన్నికల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో మద్యం, డబ్బులు ఏరులై పారుతున్నాయని బద్దుల శ్రీధర్ యాదవ్ అన్నారు. ప్రతి గ్రామానికి ఒక డంప్ ఏర్పాటు చేసి గ్రామస్తులను ప్రలోభ పెడుతూ, స్వేచ్ఛగా వారు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలలో ప్రధాన పార్టీల నాయకులు ఓటర్లను పెద్ద ఎత్తున ప్రలోభ పెడుతున్నప్పటికీ ఎన్నికల కమిషన్ ఎందుకని చర్యలు తీసుకోలేకపోతుందని ప్రశ్నించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహించడం అంటే ఇదేనా? అంటూ ఎలక్షన్ కమిషన్ నిలదీశారు. డబ్బుమయమైన ఇటువంటి రాజకీయ వ్యవస్థలో, ఇక సబ్బండ వర్గాల ప్రజలు రాజ్యాధికారంలో భాగస్వాములు ఎలా కాగలుగుతారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఏరులై పారుతున్న మద్యం, డబ్బు కట్టలకు అడ్డుకట్ట వేయలేకపోతే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని బద్దుల శ్రీధర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా మలుచుకోవడం వల్లే, ఇలాంటి దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. మద్యం డబ్బులు పంచి ఓట్లను కొనుగోలు చేస్తున్నవారు, రేపు ప్రజా సమస్యల గురించి పట్టించుకోరన్న విషయాన్ని ఓటర్లు గుర్తించాలని బద్దుల శ్రీధర్ యాదవ్ కోరారు.

## చేనేత జీఎస్టీ మీటింగులో తాగి మాట్లాడినవా?

### 'ట్విట్టర్? టిల్లు' సమాధానం చెప్పాలి

### మంత్రి కేటీఆర్‌పై బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ ఫైర్

చౌటుప్పల్ : చేనేత వస్త్రాలపై జీఎస్టీ గురించి జరిగిన మీటింగులో మంత్రి కేటీఆర్? ఎందుకు మాట్లాడలేదని బీజేపీ స్టేట్?చీఫ్ ?బండి సంజయ్ కుమార్? ప్రశ్నించారు. అప్పుడు మందు తాగి మాట్లాడినవా అని మండిపడ్డారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బండి సంజయ్? సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి దీపావళి శుభాకాంక్షలు చెప్పి, కమలం పువ్వు చూపిస్తూ ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులపై ప్రేమ ఉంటే బతుకమ్మ చీరల తయారీలో మునుగోడు నియోజకవర్గంలోని ఎంత మందికి అవకాశం కల్పించావని ప్రశ్నించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ గురించి మొదటి మీటింగులో ఎందుకు ప్రశ్నించలేదో 'ట్విట్టర్ ?టిల్లు' సమాధానం చెప్పాలని, జీఎస్టీ మీటింగులో కేటీఆర్? ప్రసంగం వీడియోను చూపిస్తూ నిలదీశారు. నూలు, రంగులపై రాష్ట్ర ప్రభుత్వ 50 శాతం సబ్సిడీ ఇస్తామని ఎందుకు ఇవ్వలేదో జనాలకు చెప్పాలన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే కుటుంబ పాలనకు ఆమోదం తెలిపినట్లు అవుతుందన్నారు. డబుల్?ఇండ్లు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలకు సాయం చేయకుండా తమ పాలనకు ప్రజలు మద్దతు ఉందని ప్రకటించుకోవడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనం అన్నారు. లిక్కర్, డబ్బు పంచి, అబద్ధాల ప్రచారంతో గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికలు మునుగోడుకు మాత్రమే కాదని, తెలంగాణ



పేదల భవిష్యత్తు వీటిపైనే ఆధారపడి ఉందన్నారు. ప్రజలంతా బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంజయ్ ?వెంట మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గొని శంకర్ ఉన్నారు.


దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

9199492224450

## ఆందోల్ నియోజకవర్గం ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

### చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ



వార్త మిర్రర్ ప్రతినిధి 24/22"చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఆందోల్ శాసనసభ్యులు శ్రీ క్రాంతి కిరణ్ గారు అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ఆందోల్ నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా కోటి ఆనందాల దీపాలు వెలగాలి" ఆయన ఆకాంక్షించారు. దీపావళి చెడు పై మంచి సాధించే విజయాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. దీపావళి సందర్భంగా ఆనంద ఉత్సవాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన అన్నారు.

## మెదక్ ప్రతినిధి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్‌సి శేరి సుభాష్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రజలందరికి సిఎం కేసిఆర్ రాజకీయ కార్యదర్శి, ఎంఎల్‌సి శేరి సుభాష్ రెడ్డి గారు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో చీకటిని తొలగించి వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమని ఎంఎల్‌సి గారు పేర్కొన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కూడా దీపావళి పండగ విశిష్టత అన్నారు. ప్రజలందరు ఈ పండుగను కాలుష్య రహితంగా పర్యావరణ హితంగా సంతోషంగా జరుపుకోవాలని, పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా పండగ జరుపుకోవాలని ఎంఎల్‌సి గారు సూచించారు. ఈ దీపాల పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, శ్రేయస్సు, అదృష్టాన్ని నింపాలని కోరుతున్నట్లు ఎంఎల్‌సి శేరి సుభాష్ రెడ్డి గారు ఆకాంక్షించారు.



## దీపావళి పండుగలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

దీపావళి సందర్భంగా నేడు నారాయణఖేడ్ పట్టణంలోని పలు వ్యాపార దుకాణాలలో నిర్వహించు మహా లక్ష్మి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మన గౌరవ శాసనసభ్యులు శ్రీ.మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు. ఎమ్మెల్యే గారిని సన్మానించి వ్యాపారస్తులు. వారితో పాటుగా మున్సిపల్ ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ ప్రతినిధి:-25/10/2022 నారాయణఖేడ్ మండల లోని సంజీవ రావుపేట్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మన గౌరవ శాసనసభ్యులు శ్రీ.మహారెడ్డి భూపాల్‌రెడ్డి. ఈ కర్యక్రమంలో మండల మరియు గ్రామ ప్రజాప్రతినిధులు,రైతు కమిటీల నాయకులు,రైతులు,ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ పథకం పై విషం చిమ్మిన బిజెపి

### కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి. ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : గొల్ల కురుమ లను మోసం చేసిన బిజెపి వారి నోటికాడి ముద్దను లాగేసుకుందని అన్నారు గొల్ల కురుమల ఆర్థిక భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ అడ్డుకున్నది బిజెపి అన్నారు గొల్ల కురుమల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన బిజెపి రాజకీయ లబ్దే ప్రధాన లక్ష్యంగా గొర్రెల పంపిణీ నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిందని అన్నారు బిజెపి స్వతంత్రాలను మునుగోడు ఎన్నికల్లో గొల్ల కురుమలు తిప్పి కొడతారని అన్నారు బిజెపి ఓటమి లక్ష్యంగా పనిచేస్తారని హెచ్చరించారు



## అబ్దుల్లా గారి మరణానికి మహీంద్రా & మహీంద్రా రెడ్డి పరామర్శించారు.

వార్త మిర్రర్ ప్రతినిధి:-25/10/2022 : ఈరోజు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ మల్కాపురం శివకుమార్ గారు మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా గారి తండ్రి నిన్న మరణించడంతో శాంతినగర్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించటం జరిగింది.అలాగే మహీంద్రా ఏ మహీంద్రా మాజీ యూనియన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి గారి సతీమణి నిర్మల రెడ్డి గారి ఇంటికి వెళ్లి మృతదేహన్ని సందర్శించడం జరిగింది.మహింద్ర ఏ మహింద్ర యూనియన్ ప్రెసిడెంట్ హుగెల్లి రాములు, జిల్లా టిఆర్ఎస్ నాయకులు నవీన్ కుమార్, ప్రమోద్ కుమార్, సలోమోన్, కరీం, అప్రోచ్ రిజ్వాన్ రవి, అశోక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సంగారెడ్డి, రాఘవరెడ్డి, సంపత్, నర్సింలు ఉన్నారు

# ఘనంగా దీపావళి సంబరాలు.. మారుమోగిన టపాసులు మోతలు

## భక్తిశ్రద్ధలతో లక్ష్మి పూజలు



అందోల్ ప్రతినిధి:-25/10/2022 నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటావచనరు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుకలు చేసుకున్నారు. కాలక్రమేణ అదే దీపావళి పర్వదినంగా మారింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో దీపావళి పండుగ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జోగిపేట పట్టణంలో పెద్ద ఎత్తున బాణాత్మకంచ పేలుస్తూ పిల్లలు, పెద్దలు హుషారుగా గడిపారు. ఆయా ఇండ్లలో, వ్యాపార సంస్థలు, దుకాణ సముదాయాలలో వివిధ రకాల విద్యుత్ దీపాల అలంకరణతో పాటు బంతి ,చామంతి, గులాబి పూలతో అమ్మవారి తొట్లెలను తయారు చేశారు. అందులో లక్ష్మీదేవి చిత్రపటాలను నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి బాణాసంచా పేలుస్తూ అందరి జీవితాల్లో ఇలాగే వెలుగులు నింపాలని అమ్మవారిని వేడుకున్నారు.

### టపాసులకు భారీ డిమాండ్

కాలం మారుతూ వస్తున్న తరుణంలో ఆ కాలానికి అనుగుణంగా టపాసులు భారీగా అమ్ముడుపోయాయి. దీంతో టపాసులు అమ్మే వ్యాపారులు ఇదే చనువుగా తీసుకొని ఇష్టాను సార ధరలకు తపాసులను అమ్మారు. దీంతో పేద, తరగతి వారు అనుకున్న స్థాయిలో టపాసులను కొనలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా జోగిపేట పట్టణమంతా టపాసులు మోతలతో మారుమూలిపోయినప్పటికీ ఉన్న వారిదే బడితే అన్న చందనంగా పేదవారు మాత్రం దీపావళి సంబరాలు అంతంత మాత్రమే జరుపుకున్నారని చెప్పక తప్పదు.

# 9వ తరగతి విద్యార్థిని లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక టీచర్‌ను కఠినంగా శిక్షించాలి

**సంగారెడ్డి లోనీ కరుణ స్కూల్ గుర్తింపు ను వెంటనే రద్దు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు రమ్య డిమాండ్**

**డిఈవో ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ,కెవిపిఎస్ ఆందోళన**



వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10/2022 : సంగారెడ్డి లోని కరుణ పాఠశాలలో కృపా నెల్సన్ అనే ఉపాధ్యాయుడు తొమ్మిదవ తరగతి విద్యార్థిని పై లైంగికా వేధింపులకు పాల్పడడానికి ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని కీచక టీచర్ ను కఠినంగా శిక్షించాలని కర్ణ స్కూలు గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు రమ్య డిమాండ్ చేశారు.. ఈరోజు ఈ ఘటం నిరసిస్తూ డివో కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరిగింది డివో కార్యాలయం ముందు బైఠాయి జరిగింది డిఇఓ రాజేష్ తో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతలు వాగ్వివాదానికి దిగారు.. డిఇఓ స్పందించి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని, ఆ స్కూల్లో ఇన్స్పెక్షన్ కు పోతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు రమ్య మాట్లాడుతూ ఈ ఘటన గత పదిహేను రోజులుగా జరుగుతుంది విద్య అధికారులు ఎందుకు స్పందించేదని ప్రశ్నించారు.. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో స్కూల్ విద్యార్థినిపై అఘాయిత్యం మరోకముందే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ ఘటన జరగడం దుర్మార్గమని అన్నారు రోజురోజుకు విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు ఈ ఘటన గురించి మూడు రోజుల క్రితం యాజమాన్యం దృష్టిలోకి వచ్చింది. హైదరాబాద్ లోని దావ్ పాఠశాలలో జరిగిన ఘటన మరువక ముందే సంగారెడ్డి లో ఈ ఘటన పాల్పడింది. ఈ విషయం గురించి కరుణ స్కూల్ యాజమాన్యం ఏలాంటి స్పందన తీసుకోలేదు. ఆ చిన్నారి ఉపాధ్యాయుడికి భయపడి పరీక్షలు రాయడానికి కూడా వెళ్ళలేదు. ఒక పాఠశాలలో ఒక విద్యార్థి పరీక్షలకు రాకపోతేయ్ కచ్చితంగా వాళ్ళతో మాట్లాడి ఎందుకు రాలేరు అనే విషయాన్నీ తెల్సుకోవాల్సిన భాద్యత పాఠశాల యాజమాన్యం కి ఉంటది కానీ, వాళ్లకు ఈ ఘటన గురించి తెలుసు కాబట్టి అలాంటి యాక్షన్ తీసుకోలేరు. ఘతంలో కూడా నెల్సన్ అనే వ్యక్తి సదశివపేట లో ఇలాంటి దారుణం కు పాలపడినప్పుడు కూడా హెచ్చరించి వదిలేయడం జరిగింది. ఒక ఉపాధ్యానుకి పాఠశాలలో తీసుకునే ముందు అతని గురించి పూర్తిగా తెలుసుకున్నాక పాఠశాహాలోకి రానివ్వలి, ఇది ఆహ్ పాఠశాల యొక్క నిర్లక్ష్యం అని మనకి తెలుస్తుంది. వెంటనే ఆహ్ పాఠశాల గుర్తింపుని రద్దు చేసి, ఆహ్ చిన్నారికి న్యాయం చేయాలి అలాగే నెల్సిన అనే ఉపాధ్యానికి కఠినంగా శిక్షించాలి అని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) డిమాండ్ చేస్తూ సంగారెడ్డి డి.ఈ.ఓ ఆఫీస్ ముందు విద్యార్థులు అందరు ఏకం అయ్యి ధర్నా చేయడం చెరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ SFI జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు రవి రేణు కుమార్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మండలంలోని జూకల్ శివారులో గల డబల్ బెడ్రూంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10/2022 : నారాయణఖేడ్ మండలంలోని జుకల్ శివారులో గల డబుల్ బెడ్రూం ల వద్ద గల కన్వెన్షన్ సెంటర్ లో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభరక్ చెక్కుల పంపిణీ విచ్చేసిన మన గౌరవ శాస టీవినసభ్యులు శ్రీ. మహారెడ్డి భూపాల్ రెడ్డి గారిని అభివాదిస్తూ స్వాగతం పలికిన నాయకులు,ప్రజలు అనంతరం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా నియోజకవర్గం లోని 6 మండలాలైన నారాయణఖేడ్, నాగాల్గిద్ద, మానూర్, సిర్గాపూర్, కల్హేర్,కంగ్టి లలో గల వివిధ గ్రామాలకు చెందిన లికళ్యాణ లక్ష్మి మరియు షాది ముభరక్ చెక్కులను 382 మంది లబ్ధిదారులకు లిమూడు కోట్ల ఎనభై రెండు లక్షలు అందించడం జరిగింది. 6 మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ లు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎంపీటీసీ లు,సర్పంచ్



లు,మండల వివిధ కమిటీల ప్రజాప్రతిని ధులు, నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

### రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా ముద్రించే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం కు జ్ఞానమాల (97వ వారం) సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి ఐనా ఇప్పటివరకు భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించక పోవడం విచారకరమన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం జీవిస్తున్న మనం అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లపై ముద్రించి గౌరవించడం మన కర్తవ్యం అని ఆయన అన్నారు. ఈ జ్ఞానమాల కార్యక్రమంలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా! జేరిపోతుల పరుశురాం మాట్లాడుతూ నవంబర్ 26 - 2022న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరించారు.కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, , రోటరీ మెంబర్షిప్ ఎక్స్టెన్షన్ తెలంగాణ రీజియన్ చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి,సాధన సమితి జిల్లా నాయకులు భానోతు భాస్కర్ నాయక్ రావుల రాజు బండారు శివ శంకర్, ధరణికోట నర్సింహా జాగిల్ల పురం అయిలయ్య ఇంజ పద్మ ,రజిత, నలమాసు కుమార్, కొత్త లలిత, మచ్చ ఉపేందర్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పోస్ట్ కార్డ్ ద్వారా నిరసన..కప్పాటి పాండురంగా రెడ్డి



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 25 : టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరిశ్రమ,పురపాలక ఐటి శాఖ మంత్రి కెటిఆర్ గారి పిలుపు మేరకు చేనేత ఉత్పత్తులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే పూర్తిగా ఎత్తివేయాలి అని డిమాండ్ చేస్తూ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పోస్ట్ కార్డ్ ద్వారా నిరసన తెలియజేసారు. మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన చేనేత రంగం ఇప్పుడు చేనేత ఉత్పత్తులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం జియస్టి పెంపు నిర్ణయం చేనేత రంగంపై మరణ శాసనం అవుతుందని పాండురంగా రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత రెండోస్థానాన్ని ఆక్రమించిన చేనేత రంగం తెలంగాణ మినహా దేశం మొత్తం ఆందోళన కర పరిస్థితులలో ఉన్న పరిస్థితులలో కేంద్రం ప్రభుత్వము చేనేతకు వాడే ముడి సరుకులపై,చేనేత వస్త్రాలపై 5% జియస్టి విధించి, దాన్ని 12% కు పెంచాలనుకోవడం కోట్లాది మంది చేనేత ప్రత్యక్ష, పరోక్ష కార్మికుల పాలిట మరణశాసనం అవుతుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. మోడీ ప్రభుత్వం పన్నులు పెంచాలన్న ఆలోచన తప్ప చేనేత హస్తకళా రంగాళను ఆదుకోవాలన్న తలంపు లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు. చేనేత కళాకారులకు తర,తరాలుగా నైపుణ్యత,సృజనాత్మకతను పదును పెడుతూ కులవృత్తి కాళరంగాన్ని కష్టపడుతూ కాపాడుకోవలన్న తలంపే తప్ప వ్యాపార దృక్పథం ఏ కోశానలేని వారు కాబట్టి చేనేత ముడిసరుకులపై మరియు చేనేత వస్త్రాలపై వెంటనే రద్దు చేయాలని పాండురంగా రెడ్డి విజ్ఞప్తి చేసారు.



## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమనగల్‌లో పూసల సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఇచ్చిన మాట ప్రకారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న పూసల సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్న పనులను పర్యవేక్షిస్తున్న ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా పూసల సంఘం నాయకులు మాట్లాడుతూ కొన్ని ఏండ్ల నుండి అసంపూర్తిగా ఉన్న మా భవన నిర్మాణానికి అడిగిన వెంటనే మంచి మనసుతో మాకు సహకరించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ఆయన చేసిన సహకారానికి ఎల్లవేళలా మా కమ్యూనిటీ ప్రజలందరం రుణపడి ఉంటామని తెలిపారు



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళలకు ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన దాసరి ఎల్లమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో ఒక కాలును కోల్పోవడం జరిగింది. గ్రామస్తుల సమాచారం మేరకు స్పందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5,000 ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో తుర్కల పల్లి గ్రామ నాయకులు వెంకటయ్య గౌడ్,అన్వర్ పాషా, బాలరాజు,విరపాకుల శివ, రాజు, అర్జున్,రవి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, శివకృష్ణ, తాండ్ర శేఖర్,షఫీ,తదితరులు పాల్గొన్నారు.

## రేపు నాగోలు ప్లై ఓవర్ ను ప్రారంభించనున్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 25 ఈరోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లో ఎల్‌బినగర్ తెరాస ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రేపు అనగా 26.10. 2022..బుధవారం రోజున ఉదయం: 11.00 గంటలకు నాగోల్ నందు నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ను ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుందని గి కార్యక్రమానికి ఎం ఎల్ ఏ లు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు పలు విభాగాల కమిటీ సభ్యులు,ఉద్యమకారులు మహిళల కార్యకర్తల పార్టీ అభిమానులు తదితరులు విచ్చేసీ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు



## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 25/10 : తెలకపల్లి మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి ఇంటి పైకప్పు కూలిపోయి నిరాశ్రయులైన ఇటిక్యాల లక్ష్మమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులు ఉప సర్పంచ్ కృష్ణయ్యతో కలిసి ఆర్ఐ బాలస్వామికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాసిల్దార్ కు మరియు పై అధికారులకు విన్నవించి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ గ్రామ యువకులు బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో తెలకపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆర్ కృష్ణ తో పాటుగా గ్రామ యువకులు కొమ్ము రాకేష్, ఆర్. కిరణ్, శ్రీకాంత్, వినయ్, యశ్వంత్, అఖిల్, దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించండి

### టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి నియోజకవర్గ ప్రజలు దీపావళి పురస్కరించుకొని పిల్లలు పెద్దలు టపాకాయలు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని పిల్లలని అప్రమత్తం చేయాలని గతంలో చాలామంది టపాకాయల వల్ల అగ్ని ప్రమాదానికి గురవడం జరిగిందని అన్నారు దీపావళి పండుగని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని బోనగిరి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు భువనగిరి టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్




## జిల్లా కేంద్రం కోసం విద్యార్థుల మూకుమ్మడి ప్రతిజ్ఞ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ టెక్నో స్కూల్ లో మంగళవారం మూకుమ్మడిగా విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. సందర్భంగా జిల్లా సాధన సమితి నాయకులు చేగొండి మురళి , జ్వాలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందన్నారు. జిల్లా ఏర్పాటు కోసం జరిగే ఉద్యమాలలో విద్యార్థులు భాగస్వామ్యం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. రానున్న రోజుల్లో ఉద్యమం మరింత ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అప్పల పాండు, సలాకర్, శ్రీనివాస్,సైదులు, రాఘవేంద్ర, అంజయ్య,నాగరాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి పండుగ సందర్భంగా
## రామచంద్రపురం పోలీస్ స్టేషన్ సీఐకి తెలిపిన అబ్దుల్ కదిర్

వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10/2022 : దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలిపిన ఏకె ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్. రామచంద్రపురం పోలీస్ స్టేషన్ సీఐ సంజయ్ కుమార్ గారికి, క్రైమ్ సిఐ పాలవెల్లి గారికి మరియు చందానగర్ పోలీస్ స్టేషన్ సీఐ క్యాస్ట్రో గారికి ఎస్ ఐ అందరికీ శశికాంత్ రెడ్డి సర్, వెంకటేష్ సర్, నరసింహ సర్, చంద్రశేఖర్ సర్, ఎస్ ఐ శ్రీజ మేడం అందరికీ శాలువాతో ఘనంగా సన్మానం చేసి దివాలి పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్,రిహాన్,శివ కుమార్,సయ్యద్ ఇర్ఫాన్, సలీం,ముజమీల్,ఇనాయత్, ఫిరోజ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలో తిరుమలాపూర్ గ్రామపంచాయతీలోని నర్సంపల్లి తాండకి చెందిన కేతవత్ భీమ్ని మరణించరు. వారి మృతికి సంతాపం తెలిపిన చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, తాండ TRS పార్టీ ప్రెసిడెంట్ కేతావత్ రాజారాం నాయక్, నార్య నాయక్, సీతారాం నాయక్, నరసింహ నాయక్, లస్కర్ నాయక్, భాస్కర్ నాయక్, TRS పార్టీ నాయకులు, తండాసులు తదితరులు ఉన్నారు.



## దీపావళి పండగ సందర్భంగా
## గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ

వార్త మిర్రర్ జడ్చర్ల : దీపావళి పండగ సందర్భంగా నర్సింగ్ తండా గ్రామపంచాయతీ నాల్గవ వార్డుమెంబర్ మల్లెపాగ యాదయ్య గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తన వంతు సహాయంగా చీరల పంపిణీ చేసి శాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం యాదయ్య మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం నిత్యము సేవలందించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమనీ కరోనా కష్టకాలంలో కూడా వీరు చేసిన సేవలు గననీయమని ఆయన అన్నారు కొనియాడారు.




## రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రకు అన్ని సిద్ధం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10/2022 : భారత్ జోడో యాత్రలో భాగంగా చరాహుల్‌బిగాంధీ గారు నవంబర్ 2వ తారీకు పటన్ చేరు నియోజకవర్గనికి రానున్న సందర్భంగా పటాన్చెరు మండల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కాటా శ్రీనివాస్ గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డ్ మెంబర్స్,మరియు మండల పార్టీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాన్ గెజిటెడ్ (పశుసంవర్ధక శాఖ) జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నాన్ గెజిటెడ్ ( పశు సంవర్ధక శాఖ) యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా సిద్ధ గొని వెంకటరమణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూష బోయిన నర్సింహా యాదవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టి ఎన్ జివిఏ రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల అధికారి జి నరేందర్ గౌడ్, సహా అధ్యక్షులు రతన్ లు తెలిపారు. మంగళ వారం యాదాద్రి భువనగిరి జిల్లా నాన్ గెజిటెడ్ పశుసంవర్ధక శాఖ అధికారుల సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించగా, సోమవారం జిల్లా కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎన్జీవో జిల్లా పెద్దల సహకారంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారం కోసం నిస్వార్ధంగా పనిచేస్తామని తెలిపారు. జిల్లా సహాధ్యక్షులుగా బి సోమయ్య, కోశాధికారిగా రాంపాక నరేష్, కార్యనిర్వాహ కార్యదర్శిగా ఆయిలపాక శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా పి బుచ్చయ్య, పి శ్రీనివాసరావు, ఎన్ జహంగీర్, ఎం శ్యామ్, వై క్రాంతి రేఖ, ఎన్ ఉపేందర్, సంయుక్త కార్యదర్శిగా ఎన్ దుర్గమ్మ, వి రేణుక, సిహెచ్ రాజు, కే మహేష్, ఏ సురేంద్రా చారి, వి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా బి నాగరాజు, బి మల్లేష్, ఈ నాగేందర్, ఏం దామోదర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# నువ్వెంత నీ స్థాయి ఎంత

**మహిళ విఆర్ఏపై సర్పంచ్ భర్త దౌర్జన్యం**

**కులం పేరుతో వీఆర్ఏను దూషించిన శోభనాద్రిపురం సర్పంచ్ భర్త**

**అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తుంటే అడ్డుకున్న వీఆర్ఏ**



అక్రమ మట్టి తరలించడమే కాకుండా అడ్డుకున్న మహిళ వీఆర్ఏ ను కులం పేరుతో దూషించిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామంలో చోటుచేసుకుంది. అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శోభనాద్రిపురం వీఆర్ఏ ధనమ్మ సంఘటన స్థలానికి వెళ్లి అనుమతి పత్రాలు చూపించమంటే శోభనాద్రిపురం సర్పంచ్ భర్త శ్రవణ్ మహిళా అని చూడకుండా వీఆర్ఏ ధనమును కులం పేరుతో దూషించడమే కాకుండా ఆఫ్ట్రాల్ వీఆర్ఏవి నువ్వెంత నీ స్థాయంత నాతోని మాట్లాడే అంత స్థాయి కాదు నీది అని మాట్లాడిన ఫోన్ సంభాషణ వైరల్ గా మారింది. తన విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా తన పట్ల అమర్యాదగా మాట్లాడిన సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకోవాలని రామన్నపేట పోలీస్ స్టేషన్లో వీఆర్ఏ ఫిర్యాదు చేయడం జరిగింది.

## అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి



వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల కేంద్రం శివారులోని సూర్య జ్యోతి పరిశ్రమ సమీపంలో రాజాపూర్ అయ్యప్ప స్వామి సొసైటీకి నూతన భవనం కోసం కేటాయించిన స్థలంలో దీపావళి పండుగ సందర్భంగా బోరు వేయించినట్లు రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి తెలిపారు. అయ్యప్ప స్వామి ఆలయ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అలాగే గ్రామ పంచాయతీ తరపున ఆలయ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. ఆదివారం అయ్యప్ప సొసైటీ ఆధ్వర్యంలో బోరు వేయించినట్లు గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి తెలిపారు రాజాపూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయం ఏర్పాటు అయితే అయ్యప్ప మాలలు ధరించే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని, ఆలయ ఏర్పాటు వల్ల ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందని సర్పంచ్ బచ్చిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు అన్మగళ్ళ నరసింహులు, ఉప సర్పంచ్ అల్లే శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవేందర్, మండల కో -ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బేగ్, సింగిల్ విండో డైరెక్టర్ రాజు, నాయకులు నరహరి, సత్తయ్య, కావలి రామకృష్ణ, కటికే శ్రీను, వనపర్తి శ్రీను, వనపర్తి నర్సింలు మిల్క్ నరసింహ, అల్లే తిరుపతయ్య, శ్యామ్ రెడ్డి, రఘు, లింగం, రమణ, హరికృష్ణ, భీమగళ్ళ నరసింహులు, కే శ్రీను,సాయి, శ్రీకృష్ణ, బోడ రాములు, సున్నపు శ్రీను, కడాల ఆంజనేయులు, హరి, సత్యం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు గాజుల వేణును మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు పరామర్శ

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 25 బిజెపి సీనియర్ నాయకులు గాజుల వేణు గాజుల మధు తండ్రి గాజుల బాలమల్లు తల్లి చంద్రకళ గత నెల రోజుల క్రితం మృతి చెందిన సందర్భంగా గాజుల వేణు ను తన నివాసంలో మంగళవారం .మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్.విద్యాసాగర రావు పరామర్శించారు ఆయన తండ్రి స్వర్గీయ బాలమల్లు చంంద్రకళ ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆడెపు రవీందర్, కంచర్ల పర్శరాములు కోడం ఆనంద్ బాబు, పురుషోత్తంరావు గొట్టే రామచంద్రం, సురేందర్ రావు వేముల పోశెట్టి, మంచికట్ల భాస్కర్ నాగుల శ్రీనివాస్ గాజుల సదానందం, మ్యాన రాంప్రసాద్ మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం పార్లమెంటు ద్వారా తేవాలి



భువనగిరి, వార్త మిరర్ : మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం పార్లమెంటు ద్వారా తేవాలి....జిట్టా భాస్కర్ రెడ్డి. ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు..... తెలంగాణ రాష్ట్రం లో మూఢ నమ్మకాల నిర్మూలన కోసం పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టం తేవాలని ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సూర్య గ్రహణం గ్రహణం ఏర్పడిన సమయంలో (సాయంత్రం 5గంటలకు) అరటి పండు తిని,టీ తాగి ప్రజలను చైతన్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం సైన్స్ లో ఎంతో అభివృద్ధి చెందినా, కొంతమంది మతోన్మాదులు, అశాస్త్రీయ భావాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రహణం ఏర్పడిన సమయంలో ఎలాంటి ఆహార పదార్థాలు తినకూడదని, ఎలాంటి పానీయాలు తాగకూడదని, గర్భిణీ స్త్రీలు కదలకుండా పడుకోవాలని, గ్రహణ విరామం తర్వాత స్నానం చేసి, ఆహార పదార్థాలు వండుకుని తినాలని మొదలగు అశాస్త్రీయ భావాలతో ప్రజలలో ఇంకా మూఢ నమ్మకాలు,మూఢ విశ్వాసాలు పెంచి పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో బిల్లు పెట్టి "మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం" తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సైన్స్ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ కుల,మత విశ్వాసాలు అభివృద్ధికి ఆటంకాలుగా మారాయని శాంతి,సామరస్యమే ప్రగతికి దోహదపడతాయని ఆయన అన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అనుసరించిన రాజకీయ, ఆర్థిక విధానాలు దేశాన్ని, స్వయం సమృద్ధి వైపు నడిపించాయని ఆయన అన్నారు. గత చరిత్రకు, చరిత్ర నేర్పిన అనుభవాలకు భిన్నంగా, ప్రజల సాంఘిక, జీవనాన్ని, ఆధ్యాత్మిక విశ్వాసాన్ని కేంద్రంగా మార్చే విధానాల వల్ల అభివృద్ధి దెబ్బతింటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రజా సైన్స్ వేదిక ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, భానోత్ భాస్కర్ నాయక్, కురుపల్లి సత్తిరెడ్డి, ఎస్.ముత్తిరెడ్డి, షేక్ హమీద్ పాషా, సిద్దిరాములు, ఈర్లపల్లి వెంకటేష్, యాకూబ్ ఫకీర్, తదితరులు పాల్గొన్నారు.

## పాలితులు పాలకులుగా మారుతుండటం శుభ పరిణామం: రిషి సునాక్ కు బీసీ రాజ్యాధికార సమితి అభినందనలు



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 25 : అతి చిన్న వయసులో బ్రిటన్ ప్రధానిగా నియమితులైన భారత్ సంతతికి కి చెందిన రిషి సునాక్ ను బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ ఒక ప్రత్యేక ప్రకటనలో అభినందించారు.. వ్యాపారం పేరుతో మన దేశానికి వచ్చి మనల్ని బానిసలుగా చేసి, భారత దేశాన్ని దాదాపు 200 సంవత్సరాల పాటు ఏలిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని రిషి సునాక్ రూపంలో ఒక భారతీయుడు తిరిగి పాలన చేసే దశకు చేరడం ప్రపంచ చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమని దాసు సురేశ్ అభివర్ణించారు.. అభివృద్ధి పథంలో నడుస్తున్న దేశాలు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారానే పిన్న వయసులో యువత అధికారాన్ని చేపట్టి వారి దేశాన్ని సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు తద్వారా ఆయా దేశాల ప్రజాస్వామ్యంలో అద్భుతమయిన మార్పులు సంభవిస్తున్నాయన్నారు. ఇదే తరుణంలో గత 75 ఏళ్లుగా ఈ రాష్ట్రంలో, దేశంలో అణగారిన వర్గాలను అగ్ర వర్ణాలు ఏలుతూనే వస్తున్నాయన్నారు. మన వాళ్ళు ఇతర దేశాలలో అధికారాన్ని చేతపట్టగలుగుతున్నారు కానీ మన రాష్ట్రంలో, దేశంలో అణగారిన వర్గాల నాయకులు ప్రభుత్వాలను నడిపే స్థితికి నేటికీ చేరుకోకపోవడం రాజకీయ లోప భూయిష్ట విధానాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు.. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న మార్పులకు అనుగుణంగానే బీసీ రాజ్యాధికార సమితి భవిష్యత్ నాయకత్వ నిర్మాణాన్ని చేపడుతుందని తెలిపారు..

## వరి కోత మిషన్ కింద పడి వ్యక్తి మృతి

వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10/2022 : అందోల్ నియోజకవర్గం టెక్మల మండలం పరిధిలోని దన్నూరా గ్రామంలో దీపావళి పండుగ పూట విషాదం చోటుచేసుకుంది. వరి కోత కోసే మిషన్ ఒక పొలంలో నుంచి మరొక పొలంలోకి వెళ్తుండగా ప్రమాదవశత్తు ఈ ఘటన చోటుచేసుకుంది. సాయంత్రం పొలంలో నిద్రిస్తున్న మంగళి బసవయ్య పై వరి కోత మిషన్ ఎక్కడంతో మంగలి బసవయ్య విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న టేకుమను పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## సూర్యగ్రహణం సందర్భంగా పలు ఆలయాలు మూసివేత

వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10/2022 : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రం మైన రాయికోడ్ లోని శ్రీ వీరభద్ర కాళీ సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయం, హనుమాన్ మందిరం, ఉమ్మ దేవి ఆలయం, శ్రీ రుక్మిణి పాండురంగ మందిరం, తదితర ఆలయాలు సూర్యగ్రహణం సందర్భం గా మంగళవారం ఉదయాన్నే మూసివేయడం జరిగింది. తిరిగి మరల బుధవారం తెల్లవారుజామున సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం కల్పించడం జరుగుతుందని అర్చకులు, ఆలయ సిబ్బంది తెలిపారు.



## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని ప్రధాని మోడీకి పోస్ట్ కార్డ్ ని రాసిన విద్యార్థి విభాగం నేత నర్ర ప్రశాంత్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు లక్షలాదిగా ఉత్తరాలు రాయాలని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులను రాస్తున్న యూనివర్సిటీ విద్యార్థి విభాగం నాయకులు



## మానవత్వాన్ని చాటుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపల్ పరిధిలో దాతృత్వాన్ని చాటుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమనగల్ పట్టణంలో 6వ వార్డ్ శ్రీనివాస కాలనీ కి చెందిన మోచ శ్రీనివాస్ కొడుకు సత్యసాయినాథ్ 12 సం ల బాబుకు చిన్నప్పటి నుండి తలసేమియా వ్యాధి కారణంగా చాలా ఇబ్బంది పడుతున్న విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పందించి తక్షణ సాయం కింద 5000 వేల రూపాయల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా బాలుని తండ్రి మోచ శ్రీనివాస్ కు అందజేయడం జరిగింది సహాయం కోరి వచ్చిన పేద ప్రజలందరికీ సేవలు కొనసాగుతాయని, నిరుపేదలకు అండగా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. రాంనుం తల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, విఠాయిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి పర్వతాలు, మస్న గిరి, వెంకటరెడ్డి, ఆప్కారి వెంకటేష్ ,జంతుక రాజు, భాస్కర్ అశోక్ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ కాలనీ వాసులు పాల్గొన్నారు



## హైమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎంపీ పోతుగంటి రాములు

నాగర్ కర్నూల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 25 : నాగర్ కర్నూల్ నియోజకవర్గం తెలకపల్లి మండలం కార్వం గా గ్రామంలో దీపావళి పండగ రోజు సోమవారం రాత్రి గ్రామంలో నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన 2 ఐమాస్ లైట్లను గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవీ స్వామి ఎంపీటీసీ నారాయణమ్మ రామ్ రెడ్డి గ్రామస్తులతో కలసి ప్రారంభించారు. వార్డ్ మెంబర్లు నీరేష్ రజినికాంత్ గ్రామ పెద్దలు పులి కాషన్న నీలం లింగస్వామి రాము బాలయ్య భాస్కర్ రెడ్డి వీరారెడ్డి నారాయణ లక్ష్మణ్ రాంచంద్రం మహేష్ సలేశ్వరం ఆనంద్ కేశవులు వెంకటయ్య శ్రీనివాస్ రెడ్డి లింగారెడ్డి మహమూద్ యూసుఫ్ మరియు యువకుల గ్రామస్తులు ఉన్నారు




## సంస్థాన్ సర్పంచ్ని అడగండి గ్రామ అభివృద్ధికి నిధులు ఎక్కడినుంచి వచ్చాయో

### దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు కేంద్రం ఏమి ఇవ్వలేదని పదేపదే చెప్తున్నా వీళ్ళకు కేంద్రం ఎందుకు ఇస్తుందని ప్రశ్నించారు రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బుని ప్రజా సంక్షేమానికి వాడుతున్నారు కేసీఆర్ కేటీఆర్. హరీష్ రావు. వాళ్ల ఆస్తులు అమ్మి డబ్బులు పెడుతున్నారా అని టిఆర్ఎస్ నాయకులపై ఫైర్ అయ్యారు నారాయణపూర్ సర్పంచ్ని అడగండి గ్రామ అభివృద్ధిలో కేంద్రం వాటా ఎంతుందో టాయిలెట్లు. కమ్యూనిటీ హాళ్లు హరితవనాలు వైకుంఠ ధామాలు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో మీ సర్పంచ్ని అడగండి అని చెప్పారు

## రాజగోపాల్ రెడ్డి జ్వరం నుండి త్వరగా కోలుకోవాలని నియోజకవర్గ ప్రజల ప్రార్ధనలు

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ధర్మ యుద్ధం చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొంత అనారోగ్యానికి గురికావడం బాధాకరం త్వరగా కోలుకొని ధర్మ యుద్ధం కొరకు ప్రజాక్షేత్రంలో కి త్వరగా రావాలని మునుగోడు నియోజకవర్గం ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రార్థనలు చేస్తున్నారని అన్నారు



**భువనగిరి వార్త మీరర్ :- మునుగోడు బై ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి గారి వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు**



## మునుగోడు ప్రజలు టిఆర్ఎస్‌వైపే.. గులాబీ జెండా ఎగరడం ఖాయం: భువనగిరి టిఆర్ఎస్ నేతలు

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా గడపగడపకు ప్రచారంలో ప్రజలను కలిసి కెసిఆర్ సంక్షేమ పథకాలని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని తెలుపుతున్నాము ప్రజలు టిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి నీళ్ల ప్రకాష్ భువనగిరి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## మునుగోడులో గెలిచేది ప్రజాస్వామ్యమే: మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

మర్రిగూడ అక్టోబర్ 25 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ పీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రేవంత్ రెడ్డి కి మద్దతుగా మర్రిగూడ మండలం కొండూరు,వట్టిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో దేవరకొండ నియోజకవర్గ మహిళ ప్రజాప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటా ప్రచారంలోపాల్గొన్నారు.ఈకార్యక్రమంలో పీసీసీ నాయకులు,కొండూరు ఇంచార్జి సిరాజ్ ఖాన్. చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని-పవన్,మల్లెపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ-శ్రీధర్ రెడ్డి,చందంపేట ఎంపీపీ పార్వతి-చందు నాయక్. మల్లెపల్లి వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు,మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్ నాయక్,ప్రతాపనగర్ సర్పంచ్ జరుపుల లక్ష్మీ-తిరుపతి నాయక్. చెన్నారం సర్పంచ్ జగన్ నాయక్.కోల్ ముంతల్ పహాడ్ ఎంపీటీసీ రాణి-రాజు నాయక్,మహిళ కాంగ్రెస్ నేతలు శ్రీలత రెడ్డి,మన్మధ రెడ్డి,బుజ్జి బాయ్,లక్ష్మమ్మ,మణికి భాయ్,యూవజన కాంగ్రెస్, యన్ ఎస్ యు ఐ నేతలు మహేందర్, మంగ్య నాయక్,ఖదీర్,సేవా నాయక్,శివ, స్థానిక నాయకులు అశోక్ రెడ్డి, యాదయ్య,జంగయ్య,ఖదీర్,నర్సింహారెడ్డి, నర్సిరెడ్డి,భిక్షపతి గౌడ్,భగత్,గణేష్, చరణ్,తదితరులు పాల్గొన్నారు

# తండా గిరిజనుల కోసం రాజ్‌గోపాల్‌రెడ్డి ఉండు..

### తండాల్లో రాజ్ గోపాల్ రెడ్డి ప్రచారం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తండాలో గిరిజనుల బిడ్డల కోసం కోమటిరెడ్డి రాజు గోపాల్ రెడ్డి గా ముందుంటా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో కొర్ర తండా,రాదనగర్ తండా, పోర్లగడ్డ తండా,మర్రి బాయ్ తండా, కడప గండి తండా, వాచతండ,గంగమూల తండ, కడీల బాయి తండా, రాచకొండ తండా,తుంభాయి తండా, వెంకమ్ భాయ్ తండా ఉప ఎన్నికల ప్రచారం నేపథ్యంలో తండలల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు,గిరిజనులు ఆయనకు బొట్టుపెట్టి హారతితో స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులకు న్యాయం కోసం మునుగోడు అభివృద్ధి కోసం మీకు బాగు కోసం రాజీనామా చేశాను కానీ నా స్వలాభం కోసం రాజీనామా చేయలేదు అన్నారు.డబ్బుల కోసం అమ్ముడు పోయే వ్యక్తిని అయితే మళ్లీ మీ ముందుకు ఓట్లు అడగనీకి ఎందుకు వస్తాను ప్రశ్నించారు. మునుగోడు పరిస్థితి బాగాలేదని అసెంబ్లీలో ప్రశ్నిస్తే నా గొంతును కట్టేసి నిధులు ఇవ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. గుడిసెలో ఉన్న మీకు గూడు కట్టిచ్చేదాకా నా పోరాటం ఆగదని అన్నారు. తాండల కోసం రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడినప్పుడు గిరిజనులు గుర్తు రాలేదా ఇయ్యాల తండాలో వచ్చి చేరిర్రు మంత్రులు,ఎమ్మెల్యే లు అని ఎద్దేవా చేశారు.మీ ఓటును మూడవ తరికున,సీరియల్ నంబర్ మూడు,బీజేపీ మూడవ గెలుపుగా అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు. సమావేశం



అనంతరం వెంకమ్ భాయ్ తండాలో లక్ష్మీ పూజా కార్యక్రమాలు నిర్మావహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గిరిజన బిడ్డలు పాల్గొన్నారు అందరికి రాజ్ గోపాల్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

# మునుగోడులో ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం

### కోరుట్ల నియోజకవర్గ టిఆర్ఎస్ నేతలు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 25 : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని కోరుట్ల నియోజకవర్గం టిఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు ఆయన ఇన్చార్జి గ్రామమైన నారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ టిఆర్ఎస్ ఈనెల 8 నుండి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేస్తూ మహిళలకు, యువకులకు, రైతులకు చేనేత కార్మికులకు, ఇతర గ్రామ ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను గుర్తుకు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పుట్టపాక గ్రామంలో ప్రభాకర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వస్తుందని తెలిపారు నియోజకవర్గంలో తెరాసాను ఆదరిస్తున్న తీరును చూస్తే ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి కూతురు రమ్య, జోగినిపల్లి సర్పంచ్ దుంపల రాజనర్సయ్య, కోరుట్ల పట్టణ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాల వినోద్, ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్, టిఆర్ఎస్ పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఫయాం, సీనియర్ యూత్ నాయకులు సనావుద్దీన్, ఫాయిమ్, గుగ్గిల సురేష్ గౌడ్, పిప్పర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ ఒక్కసారి అవకాశం ఇవ్వు.. నోటుకు కాదు ఓటుకు..

### బీసీ బహుజన బిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి

### తండా లో గిరిజనులతో ప్రచారంలో బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : అవ్వ ఒకసారి అవకాశం ఇవ్వు నోటుకు కాదు ఓటుకు మీ బీసీ బహుజన బిడ్డగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని బీఎస్పీ అభ్యర్థి ఆందోజ్ శంకరాచారి అన్నారు. మండలంలో మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో బీఎస్పీ అభ్యర్థి గిరిజన తండాలలో ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా అణిచివేతకు గురైన బహుజనులు తమ బాధలు కష్టాలు విముక్తి కల్పించుకోవడానికి బీసీలను గెలిపించుకోవాలని అన్నారు, ఏడు సంవత్సరాలు గడిచిన కానీ మునుగోడు మాత్రం అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు, మునుగోడులో బీసీ అభ్యర్థి పోటీలు లేకపోవడం వలనే బీసీలకు న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు.ఈ ఉప ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నుండి నేను పోటీలో ఉన్నందున మీ ఓటును ఏనుగు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.బిఎస్పి నాయకులు,గిరిజన తండాల ప్రజలు పాల్గొన్నారు



# టిఆర్ఎస్ గెలుపుతోనే దీపావళి పండుగ..

### తండలల్లో దీపావళి పండుగ రోజు జోష్ ప్రచారం..

### ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే శంకర్ నాయక్.



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు లో గెలుపే లక్ష్యంగా టిఆర్ఎస్ గెలుపుతోనే దీపావళి పండుగని తండాల ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు.ఉప ఎన్నికల సందర్భంగా తండాలలో ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఎన్నికలు అనవసరమైన ఎన్నికలు అన్నారు .రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసం బిజెపికి అమ్ముడుపోయాడన్నారు త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠంతో బుద్ధి చెబుతారని అన్నారు.ప్రతి తండాలలో ఐదుగురు చొప్పున ఎంపీటీసీలు సర్పంచులతో కలిసి ప్రభుత్వం చేసే పథకాల గురించి ప్రతి రోజు గిరిజనులకు వివరిస్తున్నామన్నారు. రైతుల గురించి తాగు, సాగు అందించి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టింది కేసీఆర్ ప్రభుత్వమని వివరించారు. గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించమని కేంద్రాన్ని కొరితే తుంగలో తొక్కి కులమత రాజకీయాలకు చిచ్చు పెడుతున్నారన్నారు. సంతలో ఆవులను గొర్రెలనుకొన్నట్టు రాజకీయ నాయకులు రాజీనామా చేయగానే బీజేపీ కొంతుందన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను డబ్బుతోనే కొనాలని రాజగోపాల్ రెడ్డి వస్తుండు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. రాజ్యాలు కూలిన రాళ్లు ఏరులై పారిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాలు ఏమీ చేయలేవని అన్నారు. అన్ని జాతులకు లబ్ధిపొచ్చించి ఒక కేసీఆర్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు ప్రజల ఆదరణ చాలా బాగుంది తండాలలో ప్రతిరోజు గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని విన్నవిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గిరిజనులతో దీపావళి పండుగ సంబరాలు

### గెలిచాక మళ్ళొస్తా దీపావళి చేద్దాం: కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : దీపావళి పండుగ సందర్భంగా మండలంలో ప్రచారం అనంతరం వెంకం భాయ్ తండ లో లక్ష్మీ పూజ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి భార్య లక్ష్మి పాల్గొని గిరిజనులతో పూజ కార్యక్రమం అనంతరం ఆట పాటలతో కనివిందు చేసి టపాసులు కాల్చి గిరిజనులకు మూడు తరికున ఓటు పువ్వు గుర్తుకు ఓటు వేసి విజయాన్ని నాకివ్వాలని వివరించి,మీ తండాలో ఇంత బాగా మమ్ములను ఎక్కడ చూడని విదంగా స్వాగతం పలికి ఆశీర్వదించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.గెలిచిన తరువాత మరో సారి మీ తండాలో దీపావళి పండుగ చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో తండా వాసులు కరంటోతు రాజు నాయక్, రవి నాయక్,మొత్య నాయక్, సిద్దు నాయక్,లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు



## కొయ్యలగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 25 : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఈరోజు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించినట్టు, ఈ ప్రచారంలో గ్రామానికి సంబంధించిన టై అండ్ డై మరియు. ఎక్స్పోర్ట్ అసోసియేషన్ వ్యాపారులతో కలిసి నిర్వహించినట్టు భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు కరిమికొండ అశోక్ తెలియజేశారు. దాదాపు 200 మంది బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు అని ఏ గడపకు పోయినా బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని, రాజగోపాల్ రెడ్డి గెలుపు తథ్యమని అశోక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం గ్రామం మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ, టై అండ్ డై, ఎక్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం రమాశంకర్, ఉపాధ్యక్షులు పొట్టబత్తిని వాసుదేవులు, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి నరసింహ, కొలను మధు, పిష్కే వెంకటేశం పాల్గొన్నారు అని అశోక్ తెలియజేశారు. వీరితో పాటు స్థానిక నాయకులు బూత్ అధ్యక్షుడు స్వామి, ఇమ్మడి ఈశ్వర్, వర్కాల రఘురాం అల్మాస్పేట గౌతమ్ బిస్కెట్ సంజీవ మాచర్ల సంతోష్ జిల్లా పాండు కర్నాటి శ్రీహరి పిసికె నరేందర్ పాల్గొన్నారు

# నేతన్నలకు చేయూతగా నిలిచిన ఘనత సీఎం కేసీఆర్‌దే..

### పద్మశాలిలంతా టిఆర్ఎస్ వైపు ఉండాలి
### మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి
### ఎమ్మెల్సీ ఎల్. రమణ, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : రాష్ట్రంలో లేని విధంగా అన్ని కుల వృత్తుల ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్సీ ఎల్. రమణ, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.నేతన్నల కుటుంబాలకు చేయూతగా నిలిచిన ఘనత రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కి దక్కుతుందని వారు పేర్కొన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గ్రామానికి చెందిన పద్మశాలీల కుటుంబాలతో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతల తలరాతలు మార్చి, చేనేతల పక్షాన నిలిచింది టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో మాత్రమే చేనేత వస్తులపై జిఎస్టిని టిఆర్ఎస్ ప్రభుత్వం విధించలేదని అన్నారు, చేనేత బట్టలు అద్దె కలర్స్ రసాయనాలను సబ్సిడీపై అందిస్తున్నారని తెలిపారు. పద్మశాలి కుటుంబాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి పార్టీని మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడించాలని వారు పిలుపునిచ్చారు.చేనేతలంతా టిఆర్ఎస్ వైపే ఉండాలని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే నేతన్నల తో కలిసి మోదీకి పోస్ట్ రాసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల్ల భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ సీతారాములు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి నరసింహారెడ్డి, గంజి మురళీధర్, ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, టిఆర్ఎస్ వై మండల అధ్యక్షులు ఆడెపు సురేష్, మాజీ ఎంపిటీసీ పరదేశి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాలయ్య, సిపిఎం, నాయకులు పెద్దులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, టిఆర్ఎస్ కు హటావో కాంగ్రెస్ కి బాచవో
## టిపిసిసి నాయకులు కేతావత్ భీల్యా నాయక్



మర్రిగూడ అక్టోబర్ 25 వార్త మిర్రర్ : మునుగోడు నియోజక వర్గంలో టిపిసిసి నాయకులు కేతావత్ బీల్య నాయక్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రం లొ గల టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఇక్కడ ఏ విధమైన అభివృద్ధి చేయలేదని ఆ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి అవినీతి రాబందుల వలే దోచుకోవడం తప్ప ఇక్కడ చేసింది శూన్యం అన్నారు.ఈ మునుగోడు లొ కాంగ్రెస్ పార్టీ హాయంలో గోవర్ధన్ రెడ్డి చేసిన పనులనే తెలియజేస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు . రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ అత్యదీక మెజార్టీ తో గెలిపించుకునే బాధ్యత మనపైన ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవదాస్, యాదయ్య, మానుపాటి నర్సిహ్మ, కృష్ణయ్య, దాసరి వెంకన్న, మెతిరాం, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు గడ్డ కడిల్ బాయ్ తండా కాంగ్రెస్ పార్టీ అడ్డ : డాక్టర్ రవినాయక్



మర్రిగూడ అక్టోబర్ 25 వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోదరి పాల్వాయి స్రవంతి ని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం నాడు కడిల్ బాయ్ తండా గ్రామంలో డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోదరి పాల్వాయి స్రవంతి గెలుపు కొరకు ప్రతి ఒక్క ఓటర్లు పనిచేయాలని మరియు కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి గురించి ప్రతి ఒక్క నాయకులు ఆలోచన చేయాలని ఆయన ఆరోపించారు. ఈ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని కడిల్ బాయ్ తండా గ్రామంలో ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, కడిల్ బాయ్ తండా ఇంచార్జ్ డాక్టర్ రవి నాయక్, గంద్ర సత్యనారాయణ, చలమల కృష్ణారెడ్డి పున్న కైలాసం నేత, బుజ్జి నాయక్,గోవర్ధన్, శ్రీను నాయక్, చందంపేట బంజారా అధ్యక్షులు పాండు నాయక్, కేతావత్ జబ్బర్ లాల్ నాయక్, పొట్ట మురళి, చెరుకుపల్లి మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర కిషన్ నాయక్, కేతావత్ హన్మ నాయక్,అంజి కడిల్ బాయ్ తండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో
## శంబిపూర్ కృష్ణతో పాల్గొన్న మహమ్మద్ రఫీ

వార్త మిర్రర్ అక్టోబర్ 25 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు ప్రచారంలో భాగంగా కోయిలగూడెం గ్రామం ఇంచార్జ్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో మరియు ఎమ్మెల్సీలు ఎల్ రమణ,శేరి సుభాష్ రెడ్డి,శంబిపూర్ కృష్ణ తో కలిసి డప్పులు బోనాలు బతుకమ్మలతో స్థానిక నాయకులతో ప్రచారం ర్యాలీ పాల్గొన్న మహమ్మద్ రఫీ.



## బీజేపీ కుట్రలు సాగవు: కొప్పుల

చండూరు, అక్టోబర్ 25: మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ కుట్రలు సాగవని, ధన బలం తో బీజేపీ ఎలాగైనా గెలవాలని కుయుక్తులు పన్నుతున్నదని మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. చండూరు మండలం తాస్కానిగూడెం, బోడంగిపర్తి గ్రామాల టీఆర్ఎస్ ముఖ్యనేతలతో మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం చండూరులో సమావేశం నిర్వహించారు. బోడంగిపర్తిలో మైనార్టీ నేత రజబ్ అలీ ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ నేతలు కొప్పుల సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కాంట్రాక్టుల కోసం పార్టీ మారిన బీజేపీ అభ్యర్థిని కలిసికట్టుగా ఓడించాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయిన రాజగోపాల్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. తెలంగాణలో అన్ని ప్రాంతాలకన్నా ముందు మునుగోడుకు తాగునీరిచ్చి విషపునీళ్ల నుంచి విముక్తి కలిగించింది కేసీఆరే అని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు టీఆర్ఎస్‌కే ఉన్నాయని చెప్పారు. సమావేశంలో మైనార్టీ నేతలు షర్ఫోద్దీన్. సుజావుద్దీన్, టీఆర్ఎస్ నాయకులు రాజేశ్, చిట్టిబాబు. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం నాయకులతో
## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమావేశం
### నల్లగొండ జిల్లా సగర సంగం అధ్యక్షులు సందు పట్ల లక్ష్మణ్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ సగర సంగం ఆధ్వర్యంలో సగర ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారు సగర కుల సమస్యలపై చర్చించడానికి మన సగర కులాన్ని ఆహ్వానించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర.. మరియు ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర మరియు ముఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు..రాష్ట్ర యువజన సంఘం ముఖ్య నాయకులు..జిల్లా ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.. కావున అందుబాటులో ఉన్న గ్రామ సగర ఉప్పర కమిటీ సభ్యులు.. బంధువులు పాల్గొని మన సమస్యలు చర్చిండానికి రావాలని కోరుతున్నాము..

## తంగడపల్లి ఐదవ ఆరువ
## వార్డుల్లోని ఇంఛార్జిలతో సమావేశమైన ఎమ్మెల్యే



వార్త మిర్రర్ అక్టోబర్ 25 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: మునుగోడు నియోజకవర్గం పరిధిలోని తంగడపల్లి గ్రామం ఐదవ ఆరువ వార్డుల్లో వంద ఓట్లకు ఒకరిగా నియమించిన స్థానిక మరియు కుత్బుల్లాపూర్ ఇంఛార్జిలతో ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఇంటింటికీ తెలియజేయాలని సూచించారు. చేనేత రంగంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విధించిన ఐదు శాతం జీఎస్టీని ప్రజలకు వివరించి, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వెంటనే జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు రాసి నిరసన తెలియజేయాలని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రం కర్ణాటకలో గీత వృత్తిపై విధించిన నిషేధాన్ని ఇంటింటికీ తిరిగి గీత కార్మికులకు తెలియజేయాలన్నారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మొండి వైఖరిని ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యేలా చెప్పాలని అన్నారు. ఉప ఎన్నికలో కారు గుర్తుకే ఓటు వేసేలా ప్రచారం ముమ్మరం చేయాలన్నారు.

# ప్రజల మనసుల్లో బలమైన స్థానం
### మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్




నీలగిరి, అక్టోబర్ 25: ప్రజల మనసుల్లో టీఆర్ఎస్‌కు బలమైన స్థానం ఉన్నదని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అందు కే సీఎం కేసీఆర్‌ను ప్రజలందరూ గౌరవంగా చూస్తున్నారని చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయా న్ని కాంక్షిస్తూ మునుగోడు మండలం కొరటికల్ లో మంగళవారం ఆయన ప్రచారం చేశారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం భద్రాచలానికి చెందిన ఉద్యమకారుడు తూతిక ప్రకాశ్.. భద్రాచలం నుంచి సైకిల్ యాత్ర చేపట్టారు. ఇటీవలే మునుగోడుకు చేరుకుని అన్ని మండలాల్లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. తన సైకిల్ యాత్ర 750 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా అక్కడే ప్రచారంలో ఉన్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ను ప్రకాశ్ కలిశారు.






## కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ధరలకు నిరసనగా ప్రజలు స్వతంత్ర అభ్యర్థిని గెలిపించాలి: కందండి మణిపాల్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు కావాలి కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలకు నిరసనగా స్వతంత్ర అభ్యర్థిని మునుగోడు నుంచి గెలిపించాలి అప్పుడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి వస్తుందని తెలిపారు ప్రజలు గుర్తుపెట్టుకోవాలి పెట్రోలు గ్యాస్ జిఎస్టి. బస్సు టికెట్ ధరల ను గుర్తుపెట్టుకుని ఇండిపెండెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

## మోడీ..మాస్క్‌తో పోరడి..గారడి




**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజ్ గోపాల్ రెడ్డి ప్రచార రథం తండాల్లోకి వస్తుందన్న అనందంతో ఓ కుర్రాడు డిజై సౌండ్స్ కి మోడీ మాస్క్ వేసుకొని గిరిజనుల మధ్య తిరుగుతూ కనివిందు చేశాడు.**



## చెట్లకు కాసాయి జెండాలు..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఏంటి చెట్లకు జెండాలు కాసాయి అనుకుంటున్నారా కాదండి.ఎన్నికల జోరు ప్రచారాల హోరులో అభ్యర్థులు ఒకరు పోతే ఒకరు ప్రచారం చేస్తూ ఊర్లోకి వస్తున్న సమయంలో పార్టీ అభిమానులు చెట్లకు జెండాలను కట్టి ఇలా మైమరిపించారు.



## మునుగోడు లో ఇంటింటి ప్రచారంలో బీఎస్పీ పార్టీ ఏట్టి ఆంజనేయులు కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షుడు

వార్త మిలన్ న్యూస్ అక్టోబర్ 25 : మునుగోడు నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఎస్పీ పార్టీ ఎట్టి ఆంజనేయులు



## కొయ్యలగూడెం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సుభాష్ రెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 25 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలో ఈరోజు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు, కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపిస్తే కొయ్యలగూడెంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీలు ఎల్. రమణ, సుభాష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూజా కార్యక్రమాలకు సర్వం సిద్ధం

## ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో సుప్రసిద్ధ క్షేత్రం గా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం నందు శుభకృత నామ సంవత్సర కార్తీక శుద్ధ ప్రతిపత్ నేటి నుండి మార్గశిర శుద్ధ ప్రతిపద్ తేదీ 24 :11: 22 గురువారం వరకు కార్తీక మాసోత్సవ పూర్వక వజ్ర గ్రధిత పాశుపాత మహా రుద్ర యాగ సహిత ఆకాశదీపోత్సవ మహా అన్నదాన మహోత్సవకార్యక్రమంలో శైవాగమ పండితులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వం నా అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో ఆలయాన్ని ముస్తాబు చేసినట్లు కార్తీక మాసం వేళ ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అన్నారు . పూజా కార్యక్రమం అనంతరము కార్తీక మాస మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా పరకాల వాస్తవ్యులు బండి రాణి సదానందము దంపతులు ఆలయంలో కార్తీకమాసోత్సవపూర్వక పూజా కార్యక్రమాల్లో మొదటి రోజున పురస్కరించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి నుండి జరిగే కార్తీక మాసోత్సవ పూజా



కార్యక్రమాలలో భాగంగా నెల రోజులు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలపడం జరిగింది. ఆలయ సభ్యులు ఆలయ పూజార్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటయ్య పాల్గొనడం జరిగింది.

# రోగి పట్ల స్పందించిన ఎమ్మెల్సీ సిరికొండ



## మెరుగైన వైద్యం కోసం నిమ్స్ కు తరలింపు

రేగొండ : వార్త మిర్రర్ : మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ఓ రోగి పట్ల కనికరం చూపి స్పందించాడు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించి 3 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన కలాల లక్ష్మి అనే మహిళ గత నెల రోజుల క్రితం గుండె నొప్పితో బాధపడుతుండగా వారి కుటుంబసభ్యులు ఆమెను ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. కాగా వారం రోజుల క్రితం ఆమెకు నొప్పి తీవ్రం కావడంతో మళ్లీ అదే ఆసుపత్రికి వెళ్ళగా నొప్పి తక్కువ కాకుండా ఆరోగ్యం క్షీణించడంతో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు మాటూరి రవీందర్ గౌడ్, ఎమ్మెల్సీ సిరికొండ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన హుటా హుటిన ఆమెను హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి 3 లక్షల రూపాయల ఎల్వోసీ ని మంజూరు చేయించారు. అదేవిధంగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కలాల లక్ష్మిని మంగళవారం రోజున సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి, హాస్పటల్ వైద్య ఖర్చులను మాఫీ చేయించి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు.

# ఓటుకు నోటుకు బానిస కాకండి

## సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన కేశవులు

## జిల్లా అధ్యక్షులు బండ మీది అంజయ్య

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల కేంద్రంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలో రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన కేశవులు, జిల్లా అధ్యక్షులు బండమీది అంజయ్య మాట్లాడుతూ డబ్బుకు మద్యానికి లోగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. డబ్బులను మద్యాన్ని ఫోటో ద్వారా చిత్రీకరించి జిల్లా నుండి కేసులు బుక్ చేయడం జరుగుతుంది. సమాచారం ఇచ్చిన వారిమీద అలాంటి ఇబ్బందులు ఉండన్నారు. భారత రాజ్యాంగమ్ ప్రకారం ఉండలన్నారు ఎన్నికల అభ్యర్థులు రాజ్యగం పరంగా ఉండాలన్నారు. మీటింగ్స్ కూడా అలాంటి సమయపాలన పాటించాలన్నారు. మండల స్థాయిలో సమాచార హక్కు చట్టం ప్రకారం ఒకరు ఉంటారు, వారికి సమాచారం ఇస్తే సరిపోతాడాని



అన్నారు,ఎలక్షన్ పై ఓటరు కి చైతన్య సదస్సు నిర్వహింస్తున్నామనరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన కేశవులు, ఉపాధ్యక్షులు చెపురి సతీష్ కుమార్, సమాచార హక్కుపరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బండమిది అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట

దేవరకొండ అక్టోబర్ 25 వార్త మిర్రర్ : దేవరకొండ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరిండెంట్ నల్గొండ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన ద్విచక్ర, ఆటోలు, కార్లు వాహనాలను తేదీ: 28.10.2022, శుక్రవారం రోజున వేలంపాట నిర్వహిస్తున్నారని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలియజేశారు ఈ వాహన వేలం పాట యందు ఆసక్తి గల సభ్యులు ఉదయం: 08:00 గంటలకు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ యందు ద్విచక్ర వాహనాలకు 10,000/- రూపాయలు పెద్ద వాహనాలకి 30,000/- రూపాయలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.. ఈ వేలం పాట యందు ఎలాంటి వాహనం కొనని ఎడల మీయొక్క డిపాజిట్ తిరిగి ఇవ్వడం జరుగుతుంది. ఈ వాహన వేలం పాట యందు ఆసక్తి గల సభ్యులు తేదీ: 28.10.2022, సమయం ఉదయం:08:00 గంటలకు హాజరై తమ పేరు నమోదు చేసుకోగలరని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలియజేశారు...





## రామచంద్రపురం పోలీస్ స్టేషన్ సీఐ సంజయ్ కుమార్ క్రైమ్ సిఐ పాలవెల్లి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఏకె పౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్

వార్త మిర్రర్ అక్టోబర్ 25 రామచంద్రపురం సర్కిల్ : దీపావళి పండుగ పురస్కరించుకొని ఏకె పౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ రామచంద్రపురం పోలీస్ స్టేషన్ సీఐ సంజయ్ కుమార్, క్రైమ్ సిఐ పాలవెల్లి మరియు చందానగర్ పోలీస్ స్టేషన్ సీఐ క్యాస్ట్రో, ఎస్ ఐ లు శశికాంత్ రెడ్డి, వెంకటేష్, నరసింహ, చంద్రశేఖర్, ఎస్ ఐ శ్రీజ లను కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానం అనంతరం ఏకె పౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతలు రక్షించడం కోసం వారి కుటుంబాలతో పండుగలను జరుపుకోకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని, అనునిత్యం ప్రజల కోసం పాటుపడుతున్న పోలీస్ వారిని స్ఫూర్తి తీసుకోవాలని యువతను కోరారు ఈ కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ బాధ్యులు రిహాన్,శివ కుమార్,సయ్యద్ ఇర్ఫాన్, సలీం,ముజమీల్,ఇనాయత్, ఫిరోజ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల సేవలు చిరస్మరణీయం: ఎస్పీ జె. సురేందర్‌రెడ్డి

## ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

భూపాలపల్లి : వార్త మిర్రర్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై, సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాల వల్లే ప్రశాంత జీవనం గడుపుతున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా నుండి హన్ మాన్ టెంపుల్, జయశంకర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీనివాసులుతో కలిసి, ఎస్పి సురేందర్ రెడ్డి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ. ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం పనిచేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మ రణోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసు అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ పోలీసులు మన్ననలు పొందాలని ఎస్పి సూచించారు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే మంచి పేరు ఉన్నదని, దానిని మరింత ఇనుమడింపజేసే విధంగా పని చేయాలనీ ఎస్పి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ప్రతి వ్యక్తి ఆరోగ్యం కోసం వ్యాయామం అలవాటుగా చేసుకోవాలని అన్నారు. సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని



అన్నారు .పోలీసు అమరవీరుల వారోత్సవాలాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, ఓపెన్ హౌస్, సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహింస్తున్నామని ఎస్పి పేర్కొన్నారు. ఈ ర్యాలీలో అదనపు ఎస్పి వి. శ్రీనివాసులు, భూపాలపల్లి డి.ఎస్.పి రాములు, సీఐ రాజిరెడ్డి, ఇన్స్పెక్టర్లు జితేందర్ రెడ్డి, సతీష్, సంతోష్, ఎస్ఐలు అభినవ్, రామకృష్ణ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అమరుల త్యాగాలు వెలకట్టలేనివి : మొగుళ్ళపల్లి ఎస్సై జాఢీ శ్రీధర్

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని మొగుళ్లపల్లి ఎస్సై జాఢీ శ్రీధర్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఎస్సై జాఢీ శ్రీధర్ నేతృత్వంలో పోలీసులు సైకిల్ ర్యాలీని నిర్వహించగా సర్పంచ్ మోటే ధర్మన్న ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న తరుణంలో వృత్తిలో భాగంగా అమరులైన పోలీస్ అధికారులను స్మరించుకుంటూ..వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ..పోలీస్ అమరవీరుల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో జీవించేలా 24 గంటల పాటు నిరంతరం ఉద్యోగం చేసి అమరులైన పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించారు. ప్రజల కోసం ఎలాంటి త్యాగానికైనా తెలంగాణ పోలీసులు ముందు ఉంటారని ఎస్సై గుర్తు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో సైకిల్ ర్యాలీని నిర్వహించగా. ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన యువకులకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు.



## నిమ్స్ ఆసుపత్రికు వెళ్లి పలకరించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

### హైదరాబాద్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ కిడ్నీ స్టోన్ వలన అస్వస్థతకు గురై నిమ్స్ లో చికిత్స తీసుకుంటుండగా , మంగళవారం శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి శ్రీకాంత్ ని పలకరించి...డాక్టర్ లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు



## నీటి వృదా ను అరికట్టి ప్రజలకు సక్రమంగా నీటిని అందించండి కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 25 బొల్లారం మున్సిపల్ సర్కిల్ : నీటి వృధాను అరికట్టి ప్రజలకు సక్రమంగా నీటినందించాలని ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత్త, మానవతావాది, బిజెపి సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పోచమ్మ బస్తీలో స్థానికులు ఫిర్యాదు మేరకు పోచమ్మ బస్తీనీ సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వృధా అవుతుండడంతో సమీప కాలనీలో నీరు గుంతలో నీరు చేరి దోమలకు అవసాలుగా మారుతుందని వెంటనే నీటి లీకేజీ వృధాను అరికట్టి ప్రజలకు సక్రమంగా నీటి అందించాలని మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు మున్సిపల్ సిబ్బంది వెంటనే స్పందించి లీకేజీని అరికట్టి నీటిన సక్రమంగా అందించాలని ఆయన కోరారు.



## సంగీతంలో ఐమాస్ట్ లైట్లు ప్రారంభం

వార్త మిర్రర్ ప్రతినిధి:- 25/10 : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని సింగతంలో ఐమాస్టలైట్లను ఏర్పాటు అంబేద్కర్ చౌరస్తా దగ్గర ముస్లిం జెండా సర్కిల్ వద్ద మంగళవారం జెడ్పిటిసి మల్లికార్జున్ పటేల్, స్థానిక ఎంపీటీసీ నిరంజన్ కలిసి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఎన్నో నిధులను మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తుందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రధాన కూడలి వద్ద హైమాస్తులు లైట్లు ఏర్పాటు చేయడంతో ప్రజల కుగులు నిండాయ అన్నారు



వార్త మిర్రర్ ప్రతినిధి 25 - 10 -2022 మంగళవారం నాడు మన ప్రియతమ నాయకులు మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండలంలోని బైరన్ దిబ్బ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా రాహుల్ గాంధీ చేపడుతున్నటువంటి భారత్ జోడో యాత్ర గురించి విశేషించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం మహేష్ కురుమ విశ్వేశ్వర్ పటేల్ వీరేశం రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఐమాక్స్ లైట్స్ ని ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్

అవనగల్ వార్త మిర్యాల న్యూస్ అక్టోబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఐమాక్స్ లైటింగ్స్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు విజయకృష్ణ,చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు,దుడ్డు కృష్ణ యాదవ్,విక్రమ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్,గజ్జె యాదమ్మ, పాష మరియు నాయకులు గోరటి నర్సింహా,శ్రీకాంత్ సింగ్,బైకాని శ్రీశైలం యాదవ్, రాములు, మనోహర్, బుచ్చయ్య, రేవల్లి రాజు, భరత్, శేఖర్,పాల్గొన్నారు

# దేవరకొండలో నిర్మానుష్యంగా మారిన రోడ్లు



దేవరకొండ అక్టోబర్ 25 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. నిత్యం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో రద్దీగా ఉండే పట్టణం ఒక్కసారిగా నిర్మానూసంగ మారింది. పలు కాలనీలో, స్కూల్,కాలేజీలు,ఆస్పత్రి, కార్యాలయాలు,బ్యాంకులు, నిర్మానుషంగా ఉన్నాయి.మంగళవారం, అమవాస్య, సూర్య గ్రహణం నేపథ్యంలో ప్రజలు బయట తిరగడం బాగా తగ్గిపోయింది. దీంతో జనసంచారం లేక రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. గ్రహణం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని జన విజ్ఞాన వేదిక వారు చెబుతున్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని, అయినప్పటికీ ప్రజల్లో అపోహలు, భయాలు తొలగడం లేదు.

# శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీక మాస పూజలు ప్రారంభం



దేవరకొండ అక్టోబర్ 25 వార్త మిర్రర్ :: స్నాన, దాన, జపాలు, పూజలు, ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని చేయడం వల్ల జన్మజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం "కార్తీకమాసం'. చాంద్రమానం ప్రకారం కార్తీకమాసం ఎనిమిదవది. శరదృతువులో రెండవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి "కార్తీకమాసం" అని పేరు వచ్చింది.

**"న కార్తీక నమో మాసః న దేవం కేశవాత్పరం!**

**నచవేద సమం శాస్త్రం న తీర్థం గంగాయాస్థమమ్"**

అని స్కంద పురాణంలో పేర్కొనబడింది. అంటే "కార్తీకమాసానికి సమానమైన మాసము లేదు. శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదు." అని అర్థం.శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం భోళాశంకరుని నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు.హరిహరాదులకు ప్రీతికరం... కార్తీక మాసం మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే ఆ నెల రోజులు పండుగదినాలే! అందులోను కార్తీకమాసం ఈశ్వరారాధనకు చాలా ముఖ్యమైనది. దేశం నలుమూలలా ఉన్న వివిధ ఆలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు, విశేషంగా జరుపుతూ ఉంటారు. అలా విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై కొంగుబంగారంలా సంతోషం కలిగిస్తాడు. కార్తీక మాసం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం (పెద్ద రామాలయం) లో కార్తీకమాసం సందర్భంగా బుధవారం నుంచి నెల రోజులపాటు తెల్లవారుజాము నుంచి గోత్ర నామాలచే అర్చనలు, అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. పేర్లు, గోత్రనామాలు నమోదు చేసుకోవాలనుకునే వారు రూ.251 లతో ఆలయంలో సంప్రదించాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# డాలర్ బలోపేతం.. ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.6000 కోట్ల ఎఫ్‌పీఐలు ఔట్



ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి పతనం కావడంతో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) సెంటిమెంట్ బలహీన పడింది. దీంతో ఈ నెలలో ఇప్పటి వరకు దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐలు రూ. 6,000 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 1.75 లక్షల కోట్ల విదేశీ పోర్ట్‌పోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు తరలి వెళ్లాయి. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న రష్యా యుద్ధం, ఆకాశాన్నంటే రీతిలో పెరిగిపోతున్న ధరలు, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి వడ్డీరేట్లను ఆర్బీఐ పెంచే అవకాశాలు ఉన్నందున ముమ్మందు కూడా విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలి వెళతాయని కొటక్ సెక్యూరిటీస్ రిటైల్ ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ అంచనా వేశారు. డాలర్‌పై రూపాయి విలువ బలోపేతం అయితే తిరిగి విదేశీ ఇన్వెస్టర్లు తిరిగి ఈక్విటీ మార్కెట్లలో షేర్లు కొనుగోలు చేయొచ్చు. అయితే, ఇదంతా అమెరికా ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య పరపతి సమీక్షపై ఆధార పడి ఉంటుందని జియోజిట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిస్ట్ వీకే విజయకుమార్ చెప్పారు. స్టాక్ మార్కెట్లలో లభించిన డేటా ప్రకారం ఈ నెల 21 వరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) రూ. 5,992 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. అమెరికా ఫెడ్ రిజర్వు 75 బేసిక్ పాయింట్లు వడ్డీరేట్లు పెంచడంతో సెప్టెంబర్‌లో రూ.7600 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. అంతకుముందు జూలైలో రూ.5000 కోట్లు, ఆగస్టులో అత్యధికంగా రూ. 51,200 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. గతేడాది అక్టోబర్ నుంచే దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్‌పీఐల వాటాల విక్రయం మొదలైంది.

# క్రెడిట్ స్కోర్ ఎంతకీ పెరగట్లేదా? ఈ తప్పులు చేస్తున్నారేమో చెక్ చేసుకోండి




ఎ రుణం తీసుకోవాలంటే క్రెడిట్ స్కోరు కీలకమనే విషయం చాలామందికి తెలిసే ఉంటుంది. అయితే, రుణం తీసుకునేవరకూ చాలామంది ఈ క్రెడిట్ స్కోర్ విషయాన్ని అస్సలు పట్టించుకోరు. కార్డు బిల్లులను సమయానికి కట్టకపోయినా, క్రెడిట్ కార్డు పరిమితిని ఎక్కువసార్లు గరిష్ఠంగా వాడుకున్నా.. మన క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడుతుంది. అయితే, చాలా చిన్న కారణాలకూ క్రెడిట్ స్కోర్ తగ్గడమంటూ ఏమీ ఉండదు. ఇంతకీ, క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడే అంశాలేమిటంటే.. రుణం తీసుకుని మొత్తం కట్టేసిన తర్వాత, పూర్తిగా క్లోజ్ చేయాలి. అప్పుడు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ఆ రుణాన్ని సెటిల్డ్ లేదా అకౌంట్ సోల్డ్ అనే కేటగిరిగా పరిగణిస్తాయి. ఒకవేళ రుణం కాస్త పెండింగ్ ఉన్నా, ఆ ఖాతాకు సంబంధించి నెగటివ్ ముద్రవేస్తారు. ఇలా, ఒక ఖాతా లేదా ఒకటి కంటే ఎక్కువ నెగటివ్ ఖాతాలుంటే క్రెడిట్ రిపోర్టు ఆ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటుంది.

**రుణ విచారణలు**

బ్యాంకుల్లో రుణాల కోసం ప్రయత్నించినప్పుడు అవి మీ ప్రొఫైల్ గురించి క్రెడిట్ స్కోరు అందించే సంస్థల వద్ద విచారిస్తాయి. కొంతమంది అవసరం లేకపోయినా ఎక్కువ క్రెడిట్ కార్డులు, వివిధ బ్యాంకుల్లో రుణాల కోసం ప్రయత్నిస్తారు. ఎక్కువ అప్పులు తీసుకుని మంచి లైఫ్ స్టయిల్ కోసం ప్రయత్నిస్తుంటారు. ఇలా ఎక్కువ రుణాలు తీసుకుంటే అది క్రెడిట్ స్కోరుపై రుణాత్మక ప్రభావం చూపుతుంది. ఎక్కువ రుణ విచారణలు చేసినవారి విషయంలో క్రెడిట్ స్కోరు మీద పది శాతం ప్రభావం చూపుతుంది.

**రుణదరఖాస్తు తిరస్కరణకు గురైతే..**

మీకు అక్కర్లేకపోయినా, ఆఫర్లు, తక్కువ వడ్డీ రేట్లు చూసి రుణ దరఖాస్తులు చేశారా? అయితే, ఇది మీకు ప్రమాదమే. ప్రస్తుతం ఒక క్రెడిట్ కార్డు ఉంటే చాలు.. కంపెనీలు లేదా ఆర్థిక సంస్థలు మరో క్రెడిట్ కార్డును ఇచ్చేందుకు లేదా వ్యక్తిగత రుణం అందించేందుకు మీ చుట్టూ తిరుగుతాయి. అయితే, క్రెడిట్ కార్డు లేదా రుణ దరఖాస్తు తిరస్కరణకు గురైనట్లయితే, అది క్రెడిట్ స్కోరు మీద ప్రతికూల ప్రభావం పడుతుంది.

# చిన్న కొడుపగల్ గ్రామ శివారులో చిరుత సంచారం



వార్త మిర్రర్ ప్రతినిధి: పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కొడుపగల్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చిరుత సంచరించినట్లు మిషన్ భగీరథ ఉద్యోగి లింగంపేట రమేష్ అధికారులకు తెలిపారు. లింగంపేట రమేష్ గ్రామ సమీపంలోని రామేశ్వరుని గుట్ట వద్ద గల మిషన్ భగీరథ పైప్ లైన్ వాల్వు బంద్ చేసి తిరిగి గ్రామానికి వస్తుండగా అటవీ ప్రాంతంలో చిరుత కనబడగానే తన సెల్ఫోన్లో వీడియో తీసి అధికారులకు పంపించాడు. గ్రామ సమీపంలో చిరుత సంచరించడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి:ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి



రేగొండ : వార్త మిర్రర్ : పోలీస్ అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా బుధవారం భూపాలపల్లిలో నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రక్తదానం చేసే వ్యక్తులు రేగొండ పోలీస్ స్టేషన్లో పేర్లు నమోదు చేసుకొని రావాలని సూచించారు. రేగొండ మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో నుండి పది మంది శక్తి గల యువకులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సై అన్నారు.



# పటాన్ చెరువు టౌన్ గోకుల్‌నగర్ సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్

వార్త మిర్రర్ అక్టోబర్ 25 పటాన్ చెరువు టౌన్ : పటాన్ చెరువు గోకుల్ నగర్ లో కొత్తగొల్ల మల్లేష్ యాదవ్ మిత్ర బృందం నిర్వహించిన సదర్ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆర్వీఎస్ రవి, పటాన్ చెరు యాదవ సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేష్ , చిన్న శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత వస్త్రాలపై జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలను పంపిన నేతన్నలు హాజరైన ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, ఎల్.రమణ

వార్త మిర్రర్ అక్టోబర్ 25 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ఎత్తివేయాలని మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలోని నేతన్నలు నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈరోజు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్సీ ఎల్. రమణ ముఖ్య అతిథిగా హాజరై నేతన్నలతో కలిసి కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ ఎత్తివేయాలని ఉత్తరాలను రాసి పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# పటాన్ చెరువు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్నా మెంటల్ కండిషన్ బాగాలేని ఇద్దరు అనాధలను మంచి హాస్పటల్లో చేర్పించండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కౌశికొల్లు అరుణ

వార్త మిర్రర్ అక్టోబర్ 25 పటాన్ చెరువు నియోజకవర్గం : పటాన్ చెరువు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్నా ఇద్దరు అనాధలు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కౌశికొల్లు అరుణ ఫార్మసించి పండ్లు ఆహారం అందించి అనంతరం మాట్లాడుతూ మెంటల్ కండిషన్ బాగాలేదు వాళ్ల గురించి వాళ్లు చెప్ప లేని పరిస్థితుల్లో ఉన్నారు, డాక్టర్లు సరిగా పట్టించుకోవడం లేదు ఒక పాప కాళ్ళకు మరి ఇన్ఫెక్షన్ చాలా ఎక్కువ అయింది వాళ్లకు మెరుగైన వైద్యం అందించి ఒక మంచి మెంటల్ కండిషన్ హాస్పిటల్ కి తరలిస్తే బాగుంటుంది సంబంధిత స్థానిక అధికారులను వెంటనే స్పందించి మెరుగైన చికిత్స అందించాలని అన్నారు.



# మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 25 బొల్లారం మున్సిపల్ సర్కిల్ : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి స్వర్గీయ మల్లారెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని తెరాసా పార్టీ సీనియర్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు, మంగళవారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో స్వర్గీయ మల్లారెడ్డి 20'వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గాంధీనగర్ అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేసిన గొప్ప వ్యక్తి మల్లారెడ్డి అని కొనియాడారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, వి. మాధవ్ రెడ్డి, వి.యాది రెడ్డి, వి.రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, లోకేశ్ రెడ్డి, వి.విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చంద్రయ్య, చక్రపాణి ( బొల్లారం మున్సిపల్ తెరాసా పార్టీ బి.సి. సెల్ అధ్యక్షులు), వెంకటయ్య , శంకర్, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## మానవత్వమే మన మతం

### దాతృత్వాన్ని చాటుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 25 : అమనగల్ పట్టణంలో 6వ వార్డ్ శ్రీనివాస కాలనీ కి చెందిన మోచ శ్రీనివాస్ కొడుకు సత్యసాయినాథ్ 12 సం ల బాబుకు చిన్నప్పటి నుండి తలసేమియా వ్యాధి కారణంగా చాలా ఇబ్బంది పడుతున్న విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి తక్షణ సాయం కింద 5000 వేల రూపాయల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా బాలుని తండ్రి మోచ శ్రీనివాస్ కు అందజేయడం జరిగింది. సహాయం కోరి వచ్చిన పేద ప్రజలందరికీ ఐక్యత ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని నిరుపేదలకు ఆపదలో అండగా ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బాలుని కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, విఠాయిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి పర్వతాలు, మస్న గిరి, వెంకటరెడ్డి, ఆప్కారి వెంకటేష్ ,జంతుక రాజు, భాస్కర్ అశోక్ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాధల కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దాం మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వడ్డే లింగమ్మ మంగళవారం మృతి చెందింది ఐక్యత పౌండేషన్ ద్వారా మృతి చెందిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఐక్యత పౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ కొండల్ రాజు పసుపుల రాఘవేందర్ గుప్తా రమేష్ నాయక్ మంగలి వెంకటయ్య తదితరులు ఉన్నారు



## చేనేతపై జీరో జిఎస్టి వచ్చే వరకు పోరాడుతాం ప్రధానమంత్రికి లేఖ రాద్దాం: బొల్లా శివశంకర్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 25 : ఈరోజు మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల మండల కేంద్రంలో కోయిలగూడెం నారాయణపురం మండల కేంద్రంలో మరియు పుట్టపాక చేనేత కార్మికుల తో నేతలతో సమావేశమై 0/: జిఎస్టి వర్తింపజేసీ నేతన్నలను ఆదుకోవాలని ప్రధానమంత్రి కి పోస్టుకార్డు వ్రాయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ ఎమ్మెల్సీ శంభిపూరి రాజు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మేయర్ గుండు సుధారాణి మాజీ జెడ్పీటీసీ సభ్యులు అఖిలభారత పద్మశాలి రాజకీయ అధ్యక్షుడు బొల్ల శివ శంకర్ పద్మశాలి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అందోల్ మున్సిపాలిటీలో రోడ్ల మరమ్మత్తులు

### స్వచ్ఛందంగా ఆటో యూనియన్ లే చేసుకోవడం విశేషం

వార్త మిర్రర్ ప్రతినిధి :–25/10/2022 : అందోల్ మండల్ మున్సిపాలిటీ పరిధిలోని అందోల్ గూడెం వెళ్లే దారి గుంతలమయంతో ఉన్నదాన్ని శ్రీ చైతన్య ఆటోయూనియన్ ఆధ్వర్యంలో వాళ్ల ఊరికి మరమ్మత్తులున్నా పిడబ్ల్యుడి రోడ్డు గుంతలు పడడంతో యూనియన్ మెంబర్స్ అందరూ కలిసి గుంతలను పొడి చేశారు. ఇది మెయిన్ ముఖ్యంగా అందోల్ మండల్ మున్సిపల్ అయినటువంటి అంబేద్కర్ క్లబ్ టవర్ నుండి గూడెం వెళ్లే రూటు ఊళ్ళకించి ఏమాత్రం మంచిగా లేదని గత కాలంలో ఎంతోమంది నాయకులకు చెప్పిన పట్టింపు లేకుండా నిమ్మకు నీరొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఎవరికి చెప్పకుండా వారి చైతన్యంతో ఆటో యూనియన్ గుంతలను పోల్చుకుంది. ఘనత ఆటో యూనియన్దే తెలుస్తుంది. ప్రస్తుతం ఆందోల్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ వైస్ చైర్మన్ అదేరుడంగా వెళుతుంటాడు చూస్తుంటాడు కానీ ఇప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది అంబేద్కర్ టార్చి నుండి గూడెం దాకా మొదలయింది. ఇందులో ఆటో యూనియన్ సభ్యులు అధ్యక్షుడు మొగులయ్య, ఎండి తాజుద్దీన్, గఫర్ భాయ్, నాదలాపురం రమేష్, కొత్తకోళ్ల సత్యనారాయణ, కే గోపాల్, టి రవి, థిన్ గోవర్ధన్ బాబులు విజయ్ సభ్యులు ఉన్నారు.

# మూఢనమ్మకాలను నిర్మూలిద్దాం

## సైన్స్ తోనే ప్రగతికి బాటలు

### సూర్య గ్రహణం ప్రారంభం కాగానే అరటి పండ్లు తిని మూడ నమ్మకాలు నమ్మద్దని ప్రచారం



వార్త మిర్రర్ ప్రతినిధి:– 25/10/2022 : ఈరోజు సంగారెడ్డి పట్టణంలో న్యూ బస్టాండ్ వద్ద సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సూర్య గ్రహణం ప్రారంభం కాగానే అరటి పండ్లు తిని మూఢనమ్మకాలు నమ్మవద్దు అని ప్రచారం నిర్వహించడం జరిగింది.. సూర్య చంద్ర గ్రహణాలు సైన్స్ ప్రకారమే అవి వస్తుంటాయని వాటికి లేనిపోని అబూత కల్పన కల్పిస్తూ ఏవో ఏవో శక్తులు ఉన్నాయని ప్రచారం జరుగుతున్నరు.గ్రహణాలు వచ్చిన సందర్భంగా ఏం తినవద్దని,పనులు చేయవద్దని మూడ నమ్మకాలను ఉన్నాయి.. సైన్స్ ద్వారానే ప్రగతికి బాటలు జరుగుతాయని మూడ విశ్వాసాలతో సమాజం వెనుకకు పోతుందని ఈ సందర్భంగా నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణు, సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజ్, నాయకులు పోతురాజు ప్రవన్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్ పిడియసయు జిల్లా అధ్యక్షులు సురేష్ సామాజిక సంఘాల నాయకు ఎర్రం దాస్, ప్రవీణ్,అనిల్ బుద్ధ, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు



## గోప్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక శాఖ అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం తుమ్మలకుంట గ్రామపంచాయతీ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం తలకొండపల్లి మండలం తుమ్మల కుంట తండా గ్రామపంచాయతీలో మూడవత్ గోప్య నాయక్ ఇటీవలనే మరణించడం వలన గ్రామ సర్పంచ్ ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్స్ కి తెలియజేయడం వలన అన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వాళ్ళ కుటుంబానికి 5000 రూపాయలు భార్య భీమ్ని కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడవ లక్ష్మణ్ నాయక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ ఆర్ లక్ష్మణ్ మేక భరత్ రెడ్డి వార్డ్ మెంబర్ పీరియా సేవ్ రాయుడు భరత్ కుమార్ వాసు వంశీ సూర్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చల్లాజ్యోతి మేడం జన్మదిన వేడుకలు



పరకాల : వార్త మిర్రర్ : పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పుట్టినరోజు సందర్భంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ మణికొండ శీను మాట్లాడుతూ. చల్లా జ్యోతి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను , పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ , వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి , కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, అడప రాము, పాలకుర్తి గోపి, ఏకు రాజు,శనిగరం రజిని నవీన్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎండి. జలాలుద్దీన్, పరకాల–మాదారం పిఎసిఎస్ చైర్మన్లు, వైస్ ఛైర్మన్ గుండెబోయిన నాగన్న, నల్లెల లింగమూర్తి, చందుపట్ల రాజేందర్ రెడ్డి, ఏఎంసి %ఁ% పిఏసిఎస్ డైరెక్టర్లు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్, చెరిపెల్లి సునిత శంకర్ , పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు బట్టు రవి, సాంబరాజు జ్యోతి, గూడెల్లి రజిత, బొచ్చు వెంకటేష్, బొచ్చు జింతేదర్, మేకల దేవయ్య, దుప్పటీ సుజయ్ రానా, బండారి రాజు, ఎండీ. అల్తాఫ్, బొచ్చు కొమరయ్య, గోవింద కుమార్, బొచ్చు జెపాల్, రాజా రమేష్, బొచ్చు సుగునాకర్ , బొచ్చు రమేష్, ఏకు ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి: చిట్యాల ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్‌గౌడ్



చిట్యాల : వార్త మిర్రర్ : పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని చిట్యాల ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో పోలీసులు సైకిల్ ర్యాలీని నిర్వహించగా ఎస్సై కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న తరుణంలో వృత్తిలో భాగంగా అమరులైన పోలీస్ అధికారులను స్మరించుకుంటూ..వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ..పోలీస్ అమరవీరుల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో జీవించేలా 24 గంటల పాటు నిరంతరం ఉద్యోగం చేసి అమరులైన పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ప్రజల కోసం ఎలాంటి త్యాగానికైనా తెలంగాణ పోలీసులు ముందు ఉంటారని ఆయన గుర్తు చేశారు. అమరవీరుల స్మారకార్థం బుధవారం చిట్యాల సివిల్ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు..రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చిట్యాల నుండి ఎలేటిరామయ్యపల్లి వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించగా.. ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన యువకులకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ మల్కాపురం శివకుమార్ గారితో కలిసి ప్రారంభించిన భూపాల్ రెడ్డి



వార్తమిర్రర్ ప్రతినిధి:– 25/10/2022 నారాయణ ఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రంలో DCMS వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గౌరవ నారాయణ ఖేడ్ శాసన సభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారితో కలసి ప్రారంభించిన ఉమ్మడి మెదక్ జిల్లా DCMS చైర్మన్ శ్రీ మల్కాపురం శివకుమార్ గారు .గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ఉంది.ఒక్క నిజాంపేట్ రెవెన్యూ గ్రామ పరిధిలో 1253 మంది రైతులు 3143 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట వేశారు దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం కేంద్రాన్ని నడుపుటకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అదేశించామన్నారు.నిజాంపేట్ గ్రామానికి 2215 మంది రైతులకు 19,22,9,063 రూపాయలు వారి ఖాతాలో వేశామన్నారు. మరియు 2018 నుండి నేటి వరకు గ్రామానికి చెందిన రైతులు 54 మందికి మరణించగా ఒక్కొక్కరికి రైతు భీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు 5,00,000/–వారి యొక్క అకౌంట్ యందు వేశామన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## పేకాట ఆడుతూ పట్టుబడిన వైయస్సార్ తెలంగాణ పార్టీ హుజూర్‌నగర్ మండల రైతు సంఘం అధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ ఏ ఎస్ ఐ సి హెచ్ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో లింగగిరి రోడ్ వైపున గల కప్పల రవి ఇంట్లో పేకాట ఆడుచున్నరనే నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బంది తో యుక్తముగా రైడ్ చేసి పేకాట ఆడుచున్న ఆకుల వెంకటేశ్వర్లు వైయస్సార్ తెలంగాణ పార్టీ హుజూర్ నగర్ మండల రైతు సంఘం అధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి,జనిగా వెంకటేశ్వర్లు,బలెబోయిన కోటయ్య, కప్పల రవి, గుంటూరు శ్రీనివాస రాజు లను పట్టుబడి చేసి వారి నుండి 10,070/– నగదు, 4 సెల్ ఫోన్లు లను స్వాదీనపర్చుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు

## రన్నింగ్‌కు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి

### గ్రంధాలను చైర్మన్ సంపత్

### త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తాం గెల్లి రవి



హుజూర్ నగర్ అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించినటువంటి పోలీసు ఉద్యోగులలో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా రన్నింగ్ చేసేందుకు సరైన క్రీడా మైదానం లేనందువలన హుజూర్ నగర్ లో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని హుజూర్ నగర్ గ్రంధాలను చైర్మన్ సంపత్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో గెల్లి రవికి వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం రవి మాట్లాడుతూ త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సంపత్ మనోజ్ సురేష్ రమేష్ మహేష్ చందు శశిధర్ సతీష్ వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038